Reg. No. 1118. విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K, NAGESWARA RAO

VOL 30. ANDHRA PATRIKA, MADRAS. TUESDAY, 1-2-1944 No. 254

నాయకుల విడుదల

వెంటనే జరుగవలెనని మద్రాసువిద్యార్థులకోరిక

మదరాసు, జనవరి 31:—

నిన్నటిదినం గోకలేహాలులోజరిగిన మద్రాసువిద్యార్థుల తృతీయ వార్షిక సమావేశంలో జెయిళ్లనుండి నాయకులను విడుదలచేయమని కోరుచు ఒక తీర్మానం చేయబడెను.

జాతీయ గీతాలు చదివి ప్రార్థన జరిగినమీదట కామ్రేడ్ శంకరన్ గారు విద్యార్థిసంఘ పతాకమును యెగరవేస్తూ తమప్రైడా ఆదర్శమును వివరించి విద్యార్థులు ఐక్యతతో దేశసేవయు, బెంగాలుక్షామ పీడితులసేవయు చేయాలని కోరిరి.

శ్రీ ఏ. అనంతనారాయణన్ గారు, ప్రతినిధులను విశిష్టులను స్వాగత మొసగుతూ శ్రీ బి. కే. బాసుగారు, కాంగ్రెసు వైద్య విభాగంలో పైనాపు వెళ్లి అక్కడి యుద్ధక్షతులకు సేవచేసినవారని సభ్యులకు పరిచయ మొనర్చిరి.

ప్రారంభోపన్యాసం

డా॥ బి. కే. బాసుగారు, సమావేశమును ప్రారంభిస్తూ యీ క్రింది విధముగా ఉపన్యసించిరి.

ప్రతిదేశంయొక్క జాతీయ ఉద్యమములందు విద్యార్థులే ప్రాధాన్యం వహిస్తున్నారు. అదేవిధముగా ఇండియాలోను, చైనాలోను విద్యార్థులు దేశసేవ విషయమునను శత్రునిరోధ కార్యములోను విశేష ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు. చైనా విద్యార్థులు దేశభక్తితో శత్రువును ప్రతిఘటించుటకు పాటుపడుచున్నారు. భారతదేశ విద్యార్థులు ప్రతిష్టంభన తొలగించుటకును, క్షామపీడితులకు సహాయ మొనర్చుటకును ఐక్యతతో పాటుపడుట ధర్మము.

విద్యార్థు లేవిధముగ ఇంతకు ముందు ముందంజ వేసిరో అదే రీతిని యిపుడు కూడా వారు దేశసేవా పథములు కావలెను. భారతదేశస్వాతంత్ర్య పోరాటం సాగించుటకు విద్యార్థులు తమలో విభేదాలులేక ఐకమత్యంతో మెలగుట అవసరము.

అనంతరం ఆంధ్రరాష్ట్ర విద్యార్థుల ఫెడరేషను తరపున శ్రీ నరసయ్యగారు, మధుర, తిరునల్వేలి, తిరుచినాపల్లి జిల్లాల ప్రతినిధులు తమతమసంఘాల తరపున సందేశాలు చదివిరి.

మధ్యాహ్నం తిరిగి సమావేశమయినపుడు కె. భాష్యంగారు 'విద్యార్థులు - సంఘసేవ'ను గూర్చి ఉపన్యసించుచు, విద్యార్థులు గ్రామసీమలందు ప్రజల అజ్ఞానం వైషమ్యాలు తొలగించుటకు ఎంతో ప్రచారం చేయవచ్చుననియు, సహకారపద్ధతులపై క్రొత్తరకం వ్యవసాయం చేయించి లాభం చూపవచ్చునియు తెలిపిరి.

అధ్యక్షోపన్యాసం

ప్రశాంత సన్యాలుగారు, అధ్యక్షోపన్యాసము నొసంగుచు, ఆల్ ఇండియా స్టూడెంట్సు ఫెడరేషను నందు సుమారు 90000 మంది సభ్యులుగలరనియు, అన్ని రాష్ట్రములందు ప్రతినిధులు గలరనియు, యీ సంస్థ చర్యలు సరియైనవని విద్యార్థులంతా నమ్ముచున్నారనియు, యీ సంస్థ భారతజాతీయ సంస్థయొక్క ఆదర్శములను సరిగా నెరవేర్చుచు అటు నిరంకుశ అధికారుల చేతను, ప్రతిహాలురను పోరదర భారతీయుల చేతను హాట్లు తినుచున్నదనియు చెప్పిరి.

గత రెండేండ్లలో మనదేశీయులు పడినన్ని కష్టాలు యిదివర కెన్నడు పడలేదు; సామ్రాజ్యాధికారం యొక్క చెడుగు యింతగా యెక్కువగా యిదివర కెన్నడును స్పష్టంకాలేదు. బెంగాలు, కేరళ, కరువులు దేశంలో భిన్నవర్గాలను ఏకంచేసినవి. మన కార్యం సెక్టాలంటే ఐకమత్యం పెంపొందాలి. ప్రజాసేవవలనే ఐకమత్యం సాధించాలి. జపాను దురాక్రమణ నిరోధించుటకును, జాతీయప్రభుత్వాను స్థాపించుటకును, స్వతంత్ర భారతదేశంలో భారతీయులందరికి సరిసమానత్వం చేకూర్చుటకును, ఐకమత్యంతో పనిచేయాలి. విద్యార్థులు ముందుగ తమలో తామే ఐకమత్యం కుదుర్చుకోవలెను అని సన్యాలుగారు తెలిపిరి.

తీర్మానములు

తరువాత సభలో తీర్మానములు గావించబడెను. ముందుగ ఆర్. ఎస్. పండితుగారి మరణమునకు విచారం తెల్పుచు ఏకగ్రీవంగా తీర్మానించబడెను.

నాయకుల విడుదల

ప్రస్తుత పరిస్థితులలో జాతీయనాయకులు లేకుండా పనిచేయుట ప్రజలకు కష్టం కావున నాయకులను జెయిళ్ల నుండి విడుదల చేయుమని కోరుచు తీర్మానించబడెను.

చీనా రష్యాలను బెంగాలు విద్యార్థులను అభినందించుచు తీర్మానించబడెను.

మదరాసు స్టూడెంటు ఆర్గనైజేషను అనుసరింపవలసిన కార్యవిధానం అంగీకరించబడెను.

సేషనలు స్టూడెంట్సు ఆర్గనైజేషన్ను ప్రభుత్వం హరునిషేధించుట ప్రజల సివిలు హక్కులను నిరోధించుటయే యనుచు నిరసించుచు, విద్యార్థులంతా ఏకం గావాలని కోరుచు చేసిన తీర్మానం గావించబడెను.

సరోజిని నాయుడుగారిని మాటలాడరాదని ఉత్తరువు చేయుటను నిరసించుచును, విద్యార్థులు రాజకీయములందు పాల్గొనుటకు గల హక్కును గుర్తించవలెననియు తీర్మానించబడెను. విద్యార్థులను రాజకీయ చర్యలకై శిక్షించుటను, పరీక్షలకు కట్టనివ్వకపోవుట నిరసించబడెను. మెడికలుకాలేజీ ఆఖరేడు విద్యార్థిని కాలేజినుండి తరిమివేసి ఉత్తరువు, అట్టి ఉత్తరువులన్నింటిని ఉపసంహరించాలని కోరుచు తీర్మానించబడెను.

మద్యనిషేధం తీసివేయుటను, భారతి పాటల నిషేధమును, కట్టెలులేక హాస్టల్సులో విద్యార్థులు యిబ్బంది పడుచున్నందున ప్రభుత్వంవారి కట్టెల రేషనింగుపద్ధతిని విచారించుచును తీర్మానించబడెను.

జి. ఆర్. గణేశనుగారు ప్రధానకార్యదర్శిగను, మోహనరెడ్డిగారు కోశాధికారిగను ఎన్నుకొనబడిరి.

విద్యార్థులు కొందర వినోదప్రదర్శనముతో సభ ముగిసెను.

(నెం. 178 చూడ)

శ్రీ చివుకుల వేంకటరమణ సిద్ధాంతిగారు గుణించినది

1000 ప్రతులకు 175/ 100 ప్రతులకు 20/ పోస్టేజి, పోస్టేజి ప్రత్యేకము ఒకేసారి చెల్లించి ప్రతులు కొను వ్యాపారస్థుల చిరునామా పంపినట్లయితే ఉచితముగా ప్రకటించెదము.

అర్థరుపాయాలు పంపకపోతే అవి వ్యర్థమగా పంపుచు వచ్చుటకు వీలగును : మేనేజరు.

ఆంధ్రపత్రికా కార్యాలయము, మద్రాసు.

ఇండియా మార్కెట్

నయమున సంపాదించుట మేలు

న్యూయార్క్, జనవరి 30:—

వలసరాజ్యములతో పాశ్చాత్యదేశముల సంబంధమునకు భారతదేశం గీటురాయివంటిదని అభిప్రాయపడి, 'ఫారెన్ పాలసీ అసోసియేషన్' 'ఆసియాలోని వలస స్వాతంత్ర్యం' అనే శీర్షికతో వ్రాసిన ఒక నివేదికలో ఈవిధంగా ప్రకటించింది.

"స్వతంత్రభారతం సహజంగా ఇతర దేశములతోకంటె బ్రిటన్‌తో కలిసి వర్తించడానికి అవకాశం ఎక్కువగా వున్నది. శాంతియుతంగా భారతదేశం స్వతంత్రకాగలిగితే, బ్రిటన్ బలవంతాన భారతదేశాన్ని అణచిపెట్టకపోతే, పైని చెప్పిన సంబంధం సక్రమంగా కుదురుకుంది. 'మాతృదేశాలపై ద్వేషం, అపనమ్మకం లేకపోతే వలసలు వాటితోనే చేరివుంటవి. ఆసియా అంతటా ఇదే సమస్య.

ఆసియా సంపద గొప్పది. జనాభా అధికం. గొప్ప వ్యాపారం, పారిశ్రామిక నిర్వహణం సాధ్యపడుతుంది. వలసలను అభివృద్ధి చేస్తే, అవి క్రమంగా స్వతంత్రం కాకమానవు. అది సక్రమించి వ్యవహారం సాగించినట్లయితే మేలే చేకూరగలదు.

ఇండియాకు గొప్ప భవిష్యత్తున్నది. ఆసియాలో అన్ని దేశముల కంటెను అది గొప్పదై రాణించగలదు. దాని వునికి, జనాభా, సంపద అన్నీ దాని అభివృద్ధికి అనుకూలములైనవి.

ఇండియాలోని ప్రధానమైన సంపద పెద్ద జనాభా. ఆ జనాభా జీవనప్రమాణం హెచ్చుగావడానికి ఎంతో పారిశ్రామిక వ్యవహారం అవసరం. దేశపు వ్యవసాయాన్ని పెంపుచేయడానికి చాలా అవకాశములున్నవి. వలసలు ఉత్తరోత్తర స్వతంత్రులు కాగలవని ఉద్దేశించి, వాటి జాతీయవాదమును నిరోధించక మెలగిన పారిశ్రామిక వ్యవహర్తలకు శుభమే చేకూరగలదు."

శ్రీమతి మణిబెన్ పటేలుకన్యవిడుదల

బొంబాయి, జనవరి 31:—

సర్దార్ వల్లభాయ్‌పటేలు కుమార్తెయగు శ్రీమతి మణిబెనుపటేలు కన్య, శ్రీమతి ప్రేమాకంటాక్ కన్య నిన్న మరతులేమియులేకుండ చెరసాలనుండి విడుదలచేయబడిరి.

ఢాకాలో మలేరియా

ఢాకా, జనవరి 10:

ఢాక్కాజిల్లాలో గత డిశంబరు మాసమున 52329 కొత్త మలేరియా రోగులకు ఆసుపత్రులలో చికిత్స నొసగబడెను.

రష్యాగెలిస్తే యూరపు నశించును

ప్రభుత్వం విధానంలో మార్పు వుండదు

సరోజినిదేవిపై ఆంక్ష తాత్పర్యం

న్యూఢిల్లీ, జనవరి 30 —

శ్రీమతి సరోజినీదేవిపై విధించిన ఆంక్ష బట్టి చూడగా రాజకీయ ప్రతిష్టంభన ఇప్పటికటివలెనే కొంతకాలంవరకు సాగుతూనే వుంటుం దని తోస్తుంది. రాజకీయ నిర్బంధితుల విడుదల విషయమై విచారించే ముందు, ఆగస్టుతీర్మానం ఉపసంహరింపబడవలెనని ప్రభుత్వం పట్టుపట్టుకుం దని తెలుస్తున్నది. కేంద్ర శాసనసభలో ఫిబ్రవరి ఎనిమిదవ తేదీన ఈ సంగతి చర్చకు వచ్చినప్పుడు ప్రభుత్వపక్షాన ఈ ధోరణిలోనే సమాధాన మొసగబడునని అంటున్నారు.

మాక్స్‌వెల్ స్థానే ఘటారీనవాబ్?

సర్ లెస్లీ మాక్స్‌వెల్ స్థానే హోం మెంబరుగా హైదరాబాదు సంస్థానంలో ప్రస్తుతం ప్రధానమంత్రిగా వుంటున్న నవాబ్ ఆఫ్ ఘటారీగారిని నియమించవచ్చునని ఒక ప్రస్తావన తెలియవచ్చింది. అయితే ఆయన నియామకం ద్వారా వైస్రాయి కౌన్సిల్‌లోని హిందూ ముస్లిం ప్రాతినిధ్యం హెచ్చులేర్పు లవుతుంది. ఈ సందర్భమై వినవచ్చే వార్తలను విశ్వసించేపక్షంలో, డెవలప్‌మెంట్ శాఖను ఒక హిందువుకు అప్పగించవలెనని వేవెల్ సంకల్పించి వున్నాడు. (స్వ. వి)

కలకత్తాలో రేషనింగ్

కలకత్తా, జనవరి 31:

కలకత్తాలో ఇవాళ రేషనింగ్ ప్రారంభమైంది. ఆహారధాన్యాలు బరువు 99 వేల టన్నులు రేషనింగ్ కోసం నిల్వవుంచబడినవి. వీనిలో 43½ వేల టన్నులు బియ్యం రేషన్ పాయింటు 800 వున్నయి 470 గవర్నమెంటు డిపోలు ఆఫీసు పనివాళ్ల డిపోలు 750 కలకత్తా జనసంఖ్య 30 లక్షలు వారానికి మనిషి 1 కి నాల్గుశేర్ల బియ్యం రెండు చెటాకుల చక్కెర పిల్లలకు సగం రేషనింగ్ ఇస్తారు.

జయం రష్యాకో జర్మనీకో

యుద్ధఫలితాలపై హిట్లరు సమీక్ష

బర్లిను, జనవరి 30:—

నేటిదినం నాజీప్రభుత్వపు పదునొకండవ వార్షికసభలో హిట్లరు ఉపన్యసించుచు ఈ యుద్ధంలో జర్మనీకో రష్యాకో విజయం కలుగుననియు, జర్మనికి విజయం కలిగిన యూరోపు నిలనియుండుననియు రష్యాగెలిచిన యూరోపునశించుననియు చెప్పెను. యుద్ధఫలితాలు ఏవిధముగవున్న భవిష్యత్తులో ఐరోపాఖండంలో ఇంగ్లాండుకు స్థానం వుండదనియు, ఈ యుద్ధం ముగిసిన పిమ్మట రష్యా బ్రిటనులకు యుద్ధం ప్రారంభమగుననియు హిట్లరు చెప్పెను.

"కేవలం మతిచెడిపోయిన మనిషికి తప్ప మరెవరికైనా నాకే ఈ సంగతి స్పష్టంగా తెలుస్తూనే వున్నది.

"మనుపటివలె వివిధరాజ్యములు చలాయించగల అధికారపు హెచ్చుతగ్గులను సర్దుబాటు చేసుకుంటూ రావడానికి ఇకపైన వీలుగాదు. ఇప్పటి యుద్ధంమూలంగా ఎవరు అధికార ప్రాబల్యంతో ముందుకు రాగలరన్నదే ముఖ్య సమస్య.

"బోల్షివిక్ బ్రహ్మరాక్షసి యూరప్‌లో అందరికంటె బలీయమై యూరపియన్ జాతుల కుటుంబమునకు అధిపతికావచ్చును. అందుకనే జర్మనీ ఈ యుద్ధంలో కేవలం తనకోసమేగాక, యూరప్ అంతటికోసం పోరుచున్నది.

"బోల్షివిజం జయిస్తే జర్మను ప్రజలకు 'పునః ప్రబోధం' చేసి అనగావారిని నిర్మూలించి సోవియట్ రష్యా సంతృప్తియైవుంటుం దని బ్రిటిషుపత్రికలు అనుకుంటున్నవి; ఇది హాస్యాస్పదము.

"ఈయుద్ధం కాగానే సోవియట్ రష్యాతో తిరిగి బ్రిటన్ కయ్యానికి కాలు దువ్వగల దనేది చిత్రమైట. బ్రహ్మాండమైన సోవియట్‌రష్యాను ఢీకొనిచేసే యుద్ధం ఫలితాన్ని పుట్టిలో మెదడులేనివారుమాత్రమే గ్రహించలేకపోతారు. బ్రిటన్ యుద్ధానికి దిగితే నష్టాలలో అధికభాగాన్ని సామ్రాజ్యం భరించవలసివుంటుంది. కాని దానికి భరింప శక్యంకాదు.

అమెరికా, బ్రిటనులకు బోల్షివిక్ పేదీ తప్పదు

"తమ వాగ్దానములను తామే భంగంచేయడం, బ్రిటనుకు అసాధ్యం. తెరవెనుక వుండి భాగవతం నడిపించే యూదులు అమెరికా బ్రిటనులకు మార్గావరోధం కల్పించెదరు. యుద్ధానంతరం బోల్షివిజాన్ని ఎదిరించి అమెరికా బ్రిటనులు పోరాడలేవు సరిగదా, తమ దేశములలోనే బోల్షివిజం నుండి తమ్ము రక్షించుకోవలసిన గతి పాటికి పడుతుంది.

బ్రిటన్ నిస్సహాయ!

"జర్మనీనియంత అభిప్రాయంలో బోల్షివిక్కులతో పోరును బ్రిటను తప్పించలేదు. దేశంలోని కమ్యూనిస్టు ప్రచార విషపూరితమైన రాజకీయ పక్షములపై చర్యగైకొనలేదు.

"జర్మనీ గెలువకపోతే, కొలది మాసాలలో ఉత్తర, పశ్చిమ, దక్షిణ యూరప్ జేశములకన్నిటికీ మూడిందనే చెప్పవచ్చును. జర్మనీకి సరేసరి సర్వనాశనం తప్పదు. యూదులతో కలిసి వ్యవహారం సాగించే జాతులన్నిటికీ, బ్రిటనువలెనే ప్లేను వ్యాధులవల్ల పీడింపబడే మనిషివలె అవస్థ తప్పదు. ఆఖరునిముషంలోనైనా ఆప్లేగును నిరోధించే స్థైర్యం కలగవలెను. లేకుంటే మోక్షంలేదు.

యూరప్ రక్షకులు జర్మనులే!

"యూరప్‌ఖండాన్ని రక్షించే బాధ్యత సంపూర్ణంగా జర్మను ప్రజలదే. జర్మనీ నడుమువిరిగెనా, మరే ప్రభుత్వమూ అహూణుల దండయాత్రను ఎదుర్కొనలేదు. జర్మనీ నాశనం పూర్తి అవుతుంది.

ఇంటగెలిచి, రచ్చగెలువు

"యూరప్ సంరక్షణ సంరంభ కేంద్రంగా నాజీపక్షం ఏర్పడివున్నది. దేశంలోపల బోల్షివిక్ అంటువ్యాధిలేకుండా జేసుకున్న ప్రభుత్వమే దేశం వెలుపలి బోల్షివిజమును ఢీకొనగలదు. అందుకనే జర్మనీలో యూదులకు ప్రాబల్యం పొస్తుగా లేకుండా జేసివేసితిమి.

నాజీ తత్వవ్యాప్తి తథ్యం!

"1920 అనంతరం నాజీఉద్యమం వ్యాప్తి చెందినట్లే, 1939 యుద్ధం మూలానకూడా నాజీతత్వం విశాలవ్యాప్తిని జెందగలదు. యుద్ధరంగములలోని సైనికులే ఈ తత్వమును ప్రబోధించెదరు. జర్మనీలోవలెనే ప్రపంచమంతటా ఈ యుద్ధంమూలాన ప్రజలకండ్లు తెరుపుడుపడవలెను.

"జర్మనీకి సంరక్షణకొరకై అవసరమైన ఆయుధములను చేకూర్చింది నాజీ విప్లవమే. చరిత్రలో ఇదివర కెట్టి యుద్ధములు పిదప జరిగిన దానికంటె ఈ యుద్ధాలంతరం భిన్నంగా జరుగబోదు; తూర్పు పడమరలనుండి జర్మనీపై దండెత్తేశత్రువుకు పరాజయము తప్పదని ప్రతినాజీపక్షపభ్యుని సుదృఢవిశ్వాసం. ఇందుకు సాక్షులు రంగంలోని సైనికులేగాక, దేశంలోని

4 వ పేజీ చూడుడు

రష్యనులు ఎస్టోనియా సమీపిస్తున్నారు

లట్వియా సరిహద్దుల వైపునకు పురోగమనం

మాస్కో, జనవరి 30:—

ఎస్టోనియాసరిహద్దులమీద నార్వా అనే పట్టణముఉన్నది. అపట్టణానకు ఈశాన్యంగా 26 మైళ్ళలో రష్యను సేనలిప్పుడు చేరియున్నవి.

లూగానది మీద ఉన్న కింగిసేప్ అనే పట్టణము, నార్వాకు 15 మైళ్లు తూర్పుగా వుంది. లెనిన్గ్రాదునుంచి ఎస్టోనియా లోని టాలిన్నుకు పోయే రైలుమార్గంమీద వుంది. కింగిసేప్ అను పట్టణమునకు 12 మైళ్లదూరంలో రష్యనుసేన కలదు.

మాస్కో-రీగా రైలుమార్గమున్నూ లెనిన్గ్రాడు-బడెస్సా రైలు మార్గమున్నూ నోవోసోకోలింకీ అను రైల్వే జంక్షనుపద్ద కలియుచున్నవి. నోవోసోకోలింకీ రష్యనులవశమైయున్నది. కనుక నోవోసోకోలింకీనుంచి రష్యన్ సేన లట్వియా రాజ్య సరిహద్దులవైపుగా ముందుకు పోవుచున్నది. ఇప్పుడు రష్యనుసేన లట్వియాసరిహద్దులకు 66 మైళ్ల దూరంలో ఉన్నది. మాస్కో-రీగా రైలుమార్గంమీదనున్న పుష్కిన్ స్టేషనుద్ద జర్మనులు తీవ్రంగా పోరాడుచున్నారు.

నోవోసోకోలు వాయవ్యంగాను పశ్చిమంగాను రష్యనుసేన విజృంభిస్తోంది. (1) కోస్లో, (2) పీరూ అను రెండు రైల్వే జంక్షనులను రష్యనులు పట్టుకొన్నారు. పీరూన్నీ అను పట్టణము, నీర్వా - గచీనా- లెనిన్గ్రాదు రైలుమార్గం మీదనుంచి కింగిసెప్‌కు 8 మైళ్లు తూర్పుగా ఉంది. కోస్లో అనే రైల్వే జంక్షను ఫీమార్నీకి ఉత్తరంగా 12 మైళ్ల దూరంలో వుంది.

మోలోస్కోట్సీ అను రైలు స్టేషను కూడా రష్యనుల వశమైనది.

ఈవిధంగా పురోగమించుచున్న రష్యను సేనధాటికి ఆగలేక రమారమి 3 లక్షల జర్మనుసేన తిరోగమించుచున్నది. రష్యను సేన రెండు శాఖలుగా ముందంజవేయుచు, యీ జర్మనుసేనను పరివేష్టించి పరిమార్చవలెనని ప్రయత్నించుచున్నది.

బాల్టిక్కు సముద్రంలోని రష్యను యుద్ధనావలు క్రోన్‌స్టాట్‌వద్దనుంచి ముందుకుపోయి ఫిన్లండుతో జర్మనీకి రాకపోకల సంబంధం లేకుండా చేయుటకు సముద్రమార్గమును అడ్డగించుచున్నవి.

దక్షిణ రష్యాలో ఒడెస్సా రైలుమార్గమును ఆక్రమించుటకు రష్యనులు పట్టుదలగా పోరాడుచున్నారు. కాని అచట జర్మనుల తాలూకు శ్రేష్ఠమైన 6 టాంకుదళములు పోరాడుచున్నవి. జర్మనులకు అపారనష్టము కలుగుచున్నది. అన్ని రంగములలోను జనవరి 29 తేదీని 72 జర్మను టాంకులు 25 జర్మను విమానములు ధ్వంసమైనవి.

కాంగ్రెస్ పలుకుబడి తగ్గలేదు

ఎన్నికలు జరిపితే కాంగ్రెసే గెలుస్తుంది

సర్ సెటల్వాడు అభిప్రాయం

బొంబాయి, జనవరి 30!—

"ఇంకనూ కాంగ్రెసు నాయకులు కారాగారాల్లో వున్నందునను, కాంగ్రెసు ప్రతినిధులు పదవులలో లేనందుననూ ప్రజల్లో కాంగ్రెసు పలుకుబడి ప్రభావం తీసివేయబడినదనీ, కాంగ్రెసు నిర్జీవమైపోయిందనీ కొంతమంది అనుకుంటున్నారు. అది కేవలం అపోహ అనీ, దుర్భావన అనీ ప్రజాహృదయాన్ని యెరుగలేకపోయినవా రనుకొనే మాటలనీ నా అభిప్రాయం అని మితవాద నాయకుడు సర్ చిమన్‌లాల్ సెటల్వాడ్ గారు టైమ్సు ఆఫ్ ఇండియా పత్రికకు వ్రాశారు.

ఎన్నికలు జరిపితే

ఈ రోజున గనుక ఎన్నికలు పెట్టేటయితే కాంగ్రెసుకు అఖండవిజయం చేకూరుతుంది. కాంగ్రెసుప్రతిష్ఠ మరింత ఇనుమడిస్తుం దనటానికి కాంగ్రెసు,సత్తా తెలుస్తుం దనటానికి సందేహంలేదు. దేశంలో జరిగే మున్సిపల్ ఎన్నికలలోనూ, స్థానికసంస్థల ఎన్నికలలోనూ ఫలితాలీవిషయాన్ని చెప్పకయే చెబుతున్నయి. అందువల్ల ప్రతిష్టంభన నింకాసాగించటం బ్రిటనుకుగాని ఇండియాకుగాని ఎంతమాత్రం మేలుకాదని స్పష్టమైపోయింది. ప్రతిష్టంభనకు భారతీయులే, కారకులు వారే దాన్ని పరిష్కరించుకుంటారనే వైఖరి సవ్యమైంది కాదు. తమకూ, భారతప్రజల సౌమనస్యం ఆగత్యమని బ్రిటిషువారికి తెలిసిందే.

నాయకులను కలుసుకోనియ్యాలి

జెయిళ్లల్లో వున్న నాయకులు ఆగస్టు తీర్మానాన్ని ఉపసంహరించుకో వాలనీ యుద్ధప్రయత్నాలకు తోడ్పడు తామని చెప్పాలనీ కొందరు నిష్కర్షగా చెబుతున్నారు. ఈపద్ధతిగూడా ఎంతమాత్రం సబబుగాదు. తప్పును ఒప్పుకోవటంలో తప్పులేకపోవచ్చు. ఆత్మగౌరవానికి, ప్రతిష్ఠకు అల్లాచెప్పడం భంగకరమని చెప్పకతప్పదు. అందువల్ల నాయకులు తమవైఖరిని పునర్విమర్శ చేసుకోవటానికి మధ్యమార్గం ఇంకోటి త్రొక్కాలి. అందుకోసం కొందరు బాధ్యతగల నాయకులను కాంగ్రెసునాయకులను కలుసుకోనివ్వాలి. కాంగ్రెసు నాయకులు గూడా వారిలో వారు కలుసుకొని చర్చించటానికి సౌకర్యాలేర్పరచాలి.

గాంధీజీనిజాడటానికి రాజగోపాలాచారిగారికి ప్రభుత్వం అనుమతించలేదు. గాంధీగారితో వాదప్రతివాదాలుజరిపిఆయనను ఒప్పించటానికి రాజగోపాలాచారిగారు సర్వసమర్థుడు. కారాగారంలోవున్న కాంగ్రెసు కార్యవర్గసంఘ సభ్యులంతా కలుసుకొని చర్చించటానికి అవకాశం ఇవ్వాలి. ప్రతిష్టంభన పరిష్కారం గావటమే మా అభిమతమని ప్రభుత్వంవా రంటున్నారు. వారి చర్చల ఫలితంగా సంతృప్తికరమైన పరిష్కారం కుదిరిందంటే ఇక కావలసిందేముంది? లేదు. కాంగ్రెసు నాయకులు తమ వైఖరిని వదలుకొనమంటే ప్రభుత్వానికి మరీ మంచిదిగదా: ఎల్లా అయినా ప్రభుత్వంవారికి పోయేదేమీలేదు. వారు లాభకారులే అవుతారు. ఇర్విన్ ప్రభువు వైస్రాయిగా వుండగా కాంగ్రెసు కార్యవర్గసంఘ సభ్యులను లక్నోనుంచి గూడా రప్పించి ఎరవాడలో నున్న గాంధీగారిని చూడటాని కేర్పాటులు చేశారు.

ఫిరంగులు చేబూనండి

సైనికులకు ముస్సోలినీ ఉద్బోధ

రోమ్, జనవరి 30:—

సేనానుల నుద్దేశించి ముస్సోలినీ తన శిబిరంలో ఇవాళ గావించిన ప్రసంగాన్ని రోము రేడియో ఈ క్రిందివిధంగా బ్రాడ్‌కాస్టు చేసింది.

సెప్టెంబరు 8వ తేదీన బేమరతుగా ఇటలీ లొంగిపోయినట్లు గావించుకున్న ఒడంబడికే ఒక్క మిత్రద్రోహమే కాదు- ఆత్మద్రోహమేకాదు- మాతృద్రోహం గూడాను. అల్లా చెయ్యటం మాతృదేశానికి మహాపరాధం గావించినట్లే. అది ఉన్మాదుల కృత్యం. దీనితో ఇటలీ నౌకాబలం, విమాన బలం సాయుధబలం శిథిలమై మనకు సర్వనాశనం దాపురించింది. సెప్టెంబరు మాసాంతాన ఇల్లాచెదరైన మన సేనలను తిరిగి కూడగట్టుకొనిరా ప్రారంభించాం. ఈ మహాకార్యంలో మార్షల్ గ్రేజియానీ సేవ మనం మరువలేము. బలం పోయినందుకు మనం విచారపడటంలేదు. ప్రజల చిత్తస్థయిర్యాలు చిత్తయిపోయినయి. ధృతి చెడిపోయింది. మన నూత్న సేన చెనకటి రాజసేనకు ప్రతిగా రాదు. యుద్ధంలోనూ, యుద్ధానంతరము మనల నెదుర్కొనే సమస్యలకు నిలవగలిగి వుండాలి.

కంఠంలో ప్రాణం వున్నదాకా

మీరంతా మనవత్రిపుని శౌర్య ప్రతాపాలను ప్రదర్శించాలి. కంఠంలో ప్రాణం వున్నంతవరకు దేశంకోసం పోరాడితీరాలి. రోముకోసం ప్రాణాలర్పించి మన ప్రతిష్ఠను నిలిపిన పూర్వ వీరగాథలను సంస్మరించండి. తిరిగి ఆయుధాలను చేబూనండి. నెట్టూనో వద్ద శత్రుసేనలు దిగటంతో ప్రజలు కలవరం చెందారు. రోముపరిసరాలలో తాత్కాలికంగానే అయినా-వీరాధివీరులైన జర్మను సైనికులు నిమగ్నమై యుండగా సుజ్జప్పగించి చూస్తూ వూరుకోవటం మీకు మాకుగూడా సిగ్గుచేటు. మనం ఏకనాయకత్వంక్రింద పని చేద్దాం. దేశంకోసం ప్రాణాలర్పించే వారిని చేరదియ్యాలి. ఆ యుధాలను సమాయత్తమొనర్చాలి. ముఖ్యంగా ముందు రానున్న పోరుకు మనం బద్ధకంకణులుకావాలి. మన జర్మనుమిత్రుల భుజస్కంధాలపైనే జగోపారక్షణ భారమంతా ప్రస్తుతం పడింది. త్వరలోనే వారి చెంత నిలవి శత్రువు నెదిర్చేసుముహూర్తం త్వరలోనే రాగలదు. ఆ సుముహూర్తాన్ని నిరీక్షిస్తూ అంతవరకు మన చెలిమి పరస్పరమూ ఎంత క్షేమప్రదమైనదినమూ మనం చేద్దాం.

'ప్రతిష్టంభన పరిష్కారానికి బ్రిటనుదేబాధ్యత'

సోరెన్సన్ ప్రసంగం

బర్మింగ్‌హాం, జనవరి 29:—

సోరెన్సన్ (పార్లమెంటు లేబరుపార్టీ సభ్యుడు) ఇండియావారపు సందర్భంలో బర్మింగుహాంసభలో మాట్లాడుతూ ఇల్లా చెప్పారు. భారత ప్రతిష్టంభన పరిష్కారానికి బ్రిటనుదే బాధ్యత. మాకేం పట్టింది భారతీయులదే - ఈ బాధ్యత అనే వైఖరి మనం వదలెయ్యాలి; మనం పూరికే కూర్చుంటే ప్రయోజనం లేదు. చెయ్యదలచుకుంటేమో చెయ్యాలి. ప్రజాస్వామ్యసూత్రాలను అమలుపరచాలి.

హాలిఫాక్సు మాటలకు అర్థమేమిటి?

అట్లాంటా, జనవరి 31:—

బ్రిటిషు సామ్రాజ్యమంతా ఒక్కటంగా ఏకీభవించి యుండవలెనని అమెరికాలోని బ్రిటిషు రాయబారి యగు హాలిఫాక్సు ప్రభువు గతవారం టొరోంటోలో చేసిన ఉపన్యాసంలో చెప్పిన విషయం యుద్ధం ప్రారంభం కాకపూర్వం నడచిన బ్రిటిషు విదేశాంగ వ్యవహారధోరణియొక్క నేటి నిర్వచనముగా భావించవలసియున్నదని కో-ఆపరేటివు కామను వెల్తు ఫెడరేషనుయొక్క కార్యవర్గము చేసిన తీర్మానములో వివరింపబడెను.

బెంగాలు గవర్నరుకు ఇన్ఫ్లూయెంజా జ్వరము

కలకత్తా, జనవరి 31:—

బెంగాలు గవర్నరు ఆర్. జి. కాసీగారు ఇన్ఫ్లూయెంజా జ్వరమువల్ల పడకపెట్టి యున్నారు. రాబోవువారం వారు యెట్టి కార్యక్రమము నిర్వర్తింపజాలరు. అని నేటి ఉదయము ప్రభుత్వ భవనమునుండి వెలువడిన ప్రకటన తెలుపుచున్నది.

పోప్ దేవవి నివాసరక్షణ సన్నాహం

లండన్, జనవరి 29:—

వైమానికులకు తెలిసేందుకుగాను పోప్ దేవవినివాసపు కప్పుకు రంగులు వేస్తున్నారని జర్మను ఓవర్సీస్ న్యూసు ఏజన్సీ ఇవాళ రాత్రి చెప్పింది. పోపు భవనాన్ని రక్షించటానికి ఫిరంగులలో రకులు పనిచేస్తున్నారు. రోముకు దక్షిణంగా వీరోచితమగు యుద్ధరంగానికి దగ్గర పోరుగా వుంది. వాని కిరువైపులా ఫిరంగులు పనిచేస్తున్నవి.

నోటీసులు

ఇందువలన అందరకు తెలియజేయున

మేమనగా ఫీమునిపట్నము మ్యునిసిపాలిటీలో 43-44 సంవత్సరములో అమలులో వున్న సన్నములు అన్నియు 44-45 సంవత్సరమునకుకూడ అమలులో వుండును.

ఫీమునిపట్నము, మ్యునిసిపల్ ఆఫీసు, 27-1-44. | జి. రంగయ్యపంతులు, కమీషనరు.

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు

దావా నెం. 5966/1943.

వాది:—యం. ఎస్. పొన్నప్పచెట్టి.

ప్రతివాది:—వి. పెంచు నరసింహం.

ఇందుమూలమున తెలియజేయున

మేమనగా, తే 22-12-1940 తేదీన ప్రతివాది వ్రాసియిచ్చిన ప్రోనోటు మొత్తము రు. 1,308-13-0 రాబట్టుటకుగాను వాది పైన్నన దావా నీధర్మగారివద్ద 4-2-1944 నగలు 11 గం॥లకు వాయిదా వేసియున్నది. ప్రతివాది ఆరోజు హాజరుకానిపక్షమున దావా ఆలనిపక్షోక్షముగా తీర్పుచేయబడును.

ఎన్. పంచనాథ అయ్యర్,
వాది అడ్వొకేటు.

ఇందువలన అందరకు తెలియజేయున

మేమనగా ఫీమునిపట్నము మ్యునిసిపాలిటీలోను మ్యునిసిపల్ పరిధిలోనున్న మూడుమైళ్ళ లోపల వున్నచోట్లలోను 43-44 సంవత్సరములో అమలులోవున్న ఫీజులన్నియు 44-45 సంవత్సరములో కూడ అమలులో వుండును.

44-45 సంవత్సరమునకు మద్రాసుజిల్లా మ్యునిసిపాలిటీల గజెట్టునెంబరు 249-వ నెక్కు నుప్రకారము పొందవలసిన లైసెన్సులు అన్నింటికి 44-45 సంవత్సరము ప్రారంభము కాకముందు 30 రోజులు ముందుగానే ఫీజు చెల్లించి దరఖాస్తులు చేసుకొనవలెను. లేని యెడల నూటికి యిరువదివంతున అపరాధపు ఫీజు వసూలుచేయబడును.

ఫీమునిపట్నము, మ్యునిసిపల్ ఆఫీసు, 27—1—44. | జి. రంగయ్యపంతులు, కమీషనరు.

ప్రకటనలు

కృష్ణాజిల్లాబోర్డు పరిపాలన క్రింద నున్న దేవులపద్ద సుంకములు వసూలు చేయు హక్కు కృష్ణాజిల్లాబోర్డు స్పెషలు ఆఫీసుగారిచే గాని వారి అనుమతిపొందిన వారి చేతనుగాని తే 24-2-44 వ తేదీనుండి నేలమీద వేయబడును. వివరములు కావలసిన వారు "కృష్ణాజిల్లాబోర్డు, సెక్రటరీ, చిలకలపూడి"కి వ్రాసి తెలిసికొనవచ్చును.

జిల్లాబోర్డు ఆఫీసు, కృష్ణా, చిలకలపూడి | డి. మహంతి, స్పెషలు ఆఫీసరు.

నెల్లూరు మునిసిపాలిటీ, నెల్లూరు

ఈ క్రింద నమోదు పరచిన బండ్ల దొడ్లు, మార్కెట్లలో 1944-45 సం॥ ఫీజు వసూలుచేయు హక్కును వాటి ఎదుట గల కమతపరచియుండు తేదులు గంటలకు నెల్లూరు మునిసిపల్ ఆఫీసుదొడ్డ బహిరంగముగా ఏలము చేయబడును. ఏలము పరతులకు ఆఫీసు పనిచేయు కాలములో చూచుకొనవచ్చును.

(1) పశువులవారి కోళ్ళ, కూరగాయల మార్కెట్టు 23-2-44 సాయం॥ 4 గం॥
(2) పాదలకూరు రోళ్ళు కూరగాయల చేపల మార్కెట్టు 24-2-44 ,, 4 గం॥
(3) 9 బండ్లదొడ్డి 24-2-44 సా॥ 4-30 గం॥

సంబంధితులవారు,
కమీషనరు.

ప్రేమలేఖలు

(మూడు భాగములు)

ఇందులో గగుర్పాటు గలిగించు 24 ప్రేమలేఖలు కలవు. తప్పక చదువదగినవి. బరీదు రు 3/-లు. ఒకసారెవరకు తగ్గింపు ధర పోస్టేజీతో రు 2/- లు.

ఓడరేవు: దీనిలోపాటు, మంచి అందచిత్రాల పోటోలెట్టు ఒకటి ఉచితముగా పంపబడును. 4(2-69)

KARTAR SINGH ATISH,
2, Lal Chawk, Lahore.

కుష్ఠు, బొల్లి వైగెరా మేహమున్నలు, సెగ, నవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

పాలసుగంధితైలం

సదాపోషణ, మేహపొడలు, దుష్టులు, చర్మరోగములు, తీట్లదోషములు మొదలగువాటిని అరికట్టుటలో అద్భుతమైనది

20 ఔం॥ వెల రు. 1-12-0. వి.పి. రు. 0-9-0.

పి. శ్రీ. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద నిపుణులు, పెరవలి, నెల్లూరుజిల్లా,
మదరాసు-బొంబాయి-కలకత్తా, విశాఖపట్నము, జార్జిటౌన్, సెలెక్టు ఆఫీసు ఎదురుగ.

ప్రకటన

నేటినుండి ఆంధ్రపత్రిక మచిలీపట్నం తేదీతో ప్రకటన అవును. కాబట్టి జనవరి 31 వ తేదీగల పత్రిక ఉండదు.

మేనేజరు.

గంటల పంచాంగం

స్వభాను సం॥ మాఘ శు॥ నవమి
1944 సం॥ ఫిబ్రవరి 1 మంగళవారం

సూ॥ మం॥ ఉ 7-51 అష్టమి తె 6-28 అశ్వ ఉ 10-11 వర్జ్యం ఉ 7-52 కు రా 7-38 ల 9-27 కు

శు॥ నవమి ఫిబ్రవరి 2 బుధవారం

సూ॥ మం॥ తె 5-37 గం॥ ఉ 9-36 వర్జ్యం రా 9-32 ల 11-8 కు క్రిస్మస్:

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మాఘ శు॥ సప్తమి
మంగళవారము

రైతుపరపతి సౌకర్యాలు

ఋణములలోపడి తలమున్కలై అల్లాడుచున్న ఈ రాష్ట్రమునందలి రైతు జనానీకమునకు సహకార భూమి తణఖాబ్యాంకులు ప్రారంభమైన తరువాత కొంత తరణోపాయము లభించింది. రైతుల పీల్చి పిప్పిచేయు సాహుకారు వడ్డీ రేటులనుండి తెలుగుతిధులు అధికమాసాలు మొదలగు పరతులనుండి తప్పించుకొని, ఒకమాదిరి, సరసమగు రేటుతో దీర్ఘవాయిదాలమీద ఋణముల తీర్చుకొని బయటపడుటకు వ్యవసాయకులకు మార్గము కనిపించింది.

అయితే, కేంద్రభూమితణఖా బ్యాంకుగాని, ప్రైమరీ బ్యాంకులు గాని, ప్రజలకు చేయగలిగిన సహాయాన్నంతా చేసినవా? అందు కనుకూలమగు పరిస్థితులను ప్రభుత్వమువారు కల్పించిరా? అంటే లేదనే సమాధానము చెప్పాలి. ఇందుకు, నిన్న భూమితణఖా బ్యాంకుల సమావేశములో అధ్యక్షుడు రత్ననభాపతి మొదలియారుగారు తెలిపిన ఈ క్రింది వివరములే నిదర్శనము: ఈ రాష్ట్రములోగల 35703 రెవిన్యూ గ్రామాలలో 15364 గ్రామాలు మాత్రమే ప్రాథమిక బ్యాంకుల ఆవరణలోనికి వచ్చినవి. ఇందులోను 7695 గ్రామాలలో మాత్రమే బ్యాంకులు ఋణములిచ్చినవి. ఈ రాష్ట్రములో నున్న పట్టాదారుల సంఖ్య 61.7 లక్షలు. వీరిలో నింతవరకు 23,337 మందికి మాత్రమే భూమితణఖా బ్యాంకులు ఋణము లిచ్చినవి. అనగా నూటికి 80 వంతుల గ్రామాలలో ప్రజలింకా ఈ బ్యాంకుల సహాయము నెరుగనే యెరుగరు. రైతులలో నూటికి 1/3 వంతులైనా, ప్రత్యక్షముగా ఈ బ్యాంకు లింకనూ ఏవిధమగు సహాయమూ చేయుట లేదు. ఇది యిటు లుండ, ఋణములు తీసుకొనినవారిలో గూడ కొందరిపుడు, ముందుగనే తీర్చివేయుచుండి రని సెంట్రలు బ్యాంకు నివేదిక తెలుపుచున్నది. వ్యవసాయానికి తనఖాబ్యాంకు లిపుడు చేయగల సహాయమంతా రైతులకు లభించడము లేదనటాని కింతకంటె ఏమి కావాలి.

రత్ననభాపతిగారు సూచించినటుల, వాయిదాకు ముందుగనే కొందరు ఋణముల తీర్చివేయగల్గుటకు యుద్ధపరిస్థితులే చాలవరకు కారణము. ధనికులలో చాలమంది, సురక్షితమగు ఇతర పెట్టుబడులు లేక, భూములపై కెగబడి, ధరలను వెర్రిగ పెంచుచున్నారు. ఈ యవకాశము నుపయోగించుకొని, తమ ఆస్తిలో కొంతభాగమును విక్రయించుకొని ఋణవిముక్తు లగుటకు ప్రయత్నించుచున్నారు. రైతులిటుల ఆస్తిని విక్రయించుకొనుట నిజముగ వాంఛనీయము గాదు. ఈ విధముగ ఋణవిముక్తు లగుట "గ్రుడ్డిలో మెల్ల"అని సూత్రమే చెప్పవచ్చును. ఇదిగాక మరికొందరు ధనికు లిపుడు భూములపై చవుకవడ్డీలకు ఋణము లొసగుచున్నారు, అందుచే రైతులలో కొందరు మరల సాహుకారులవద్ద ఋణ మొనర్చి తెచ్చి తీర్చుచున్నారు. బ్యాంకువారు వసూలుచేయు వడ్డీరేటు రైతుల నాకర్షింపగల్గుటలేదనుట కింతకంటె నిదర్శన మక్కరలేదు.

ప్రస్తుతము రైతుల నాకర్షించుటకును, రైతులకు నిజమగు సహాయ మొనర్చుటకును గూడ బ్యాంకువారిపుడు వసూలుచేయుచున్న వడ్డీ రేటును చాలవరకు తగ్గింపవలసి యున్నది. ఈ దేశమున వ్యవసాయము లాభదాయకమగు పరిశ్రమగ లేదనియు, ఇతరవృత్తులు లేక ప్రజలీ వ్యవసాయమును పట్టుకొని జీవితమును గడపుచున్నా రనియు అధికారులే చాలమంది అంగీకరించుచున్నారు. పంటలు బాగున్న సమయమున గూడ, "పెట్టుబడిపై నూటికి 4—5 కంటె, వ్యవసాయము నందెక్కువ లాభము గనిపించుట లేద"ని సహకారవిచారణసంఘము వారు ఇటీవలనే వెల్లడించిరి. యుద్ధ పరిస్థితులచే నిపుడు పంటల ధరలు హెచ్చినను ఇది తాత్కాలికమే. అందుచే, నీ పరిశ్రమకు నిజముగ తోడ్పడవలె ననినయెడల రైతునుండి నూటికి 5 ను మించి వడ్డీని ఆశించుట తప్పు. ఇది ఏమాత్రము కష్టసాధ్యము గాదు. కేంద్ర తణఖా బ్యాంకువారిపుడు నూటికి 3 చొప్పునవడ్డీకి పెట్టుబడుల నాకర్షించుచున్నారు. ఆ సొమ్ము నే రైతులకు ఋణ మొసగినపుడు 6 చొప్పున వడ్డీని వసూలు చేయుచున్నారు. రైతులకును, వ్యవసాయపరిశ్రమకునుగూడ ఇది చాల అన్యాయము. కేంద్ర బ్యాంకువారీ విషయమును గమనించి వడ్డీ రేటును అధమము నూటికి 5 కైనను తగ్గించుట కనుమతింపవలె నని గోరుచుండ, ప్రభుత్వమువా రడ్డగించుచుండుట విపరీతము. ఇకనైనను ప్రభుత్వమువారీ విషయమును సానుభూతితో పునర్విచారణ యొనర్చి వడ్డీని సాధ్యమైనంత వక్కువ రేటునకు తగ్గింపజేసెద రని నమ్మెదము.

సహకార విచారణ సంఘమువారు సూచించినట్లు ప్రతిగ్రామమును గూడ ఏదో యొకప్రాథమిక బ్యాంకుక్రిందకు దెచ్చుట ప్రభుత్వమువారి లక్ష్యముగనుండవలెను. ఈయాదర్శమును సాధింపవలెననిన, ప్రస్తుతమున్న 119 ప్రాథమిక తణఖాబ్యాంకు లే మాత్రము సరవాలవు. వాని సంఖ్య ఆరేడు రెట్లయినను పెరుగవలెను. ప్రభుత్వము వారింత వరకును సాలుకు ఆరేడు కొత్త బ్యాంకుల కంటె ఎక్కువ నెలకొల్పుట లేదు. ఇటీవల రెండు సత్సరములుగ కొత్త ప్రాథమిక బ్యాంకుల ప్రారంభించుట నసలే మానివేయుట విచిత్రముగనున్నది. వ్యవసాయమును ప్రోత్సహించి, పంటల నభివృద్ధి పరుపవలసినదని ఒక వైపున అధికారులు ప్రచారము చేయుచుండ, మరియొకవైపున సహకారశాఖ, రైతుల కవసరమగు పెట్టుబడి నొసగు తణఖాబ్యాంకులకు అభివృద్ధిని పూర్తిగ కట్టివైచుట కంటె విపర్యయముండదు. ప్రభుత్వమువారీ విషయమును వెంటనే పునర్విచారణ యొనర్చి సహకార తణఖాబ్యాంకుల విరివిగ నెలకొల్పి దరని ఆశించెదము.

రాపిడోనదిగట్టు జర్మనులు ఛేదించిరి

మరికొన్ని విజయాలు

ఆమ్స్టర్డ్స్, జనవరి 30:— రోముకు సమీపస్థలంలో సెట్టూనో అంకియో అనేచోట్ల పక్షుద్రతీరమువద్ద దిగినటువంటి మిత్రసేనలు అంతకంతకు ముందంజ వేసి 4 గ్రామాలను నేడు ఆక్రమించెను. (1) కాస్టెల్లో (2) కాంటోనీరా (3) కాంపోమార్టో (4) బోర్గో మాంటెల్లో- ఇవి ఆంజియో-అల్బానో రస్తామీద ఉన్నవి.

కాసినోకు ఎగువను 8½ మైళ్ల దూరంలో రాపిడో నదిగట్టును జర్మనులు తెగగొట్టిరి. ఆ నదీజలప్రవాహం కాసినో-సాన్ ఎలియా రస్తామీదకు వచ్చి రాకపోకలకు వీలు లేకుండా జలమయం చేసింది.

గారిగ్లియానో నది దిగువభాగంలోని బ్రిటిషుసేన ఒకమైలు ముందుకుపోయి మాంటి రసియానో అనే గ్రామమును పట్టుకొనెను. ఇది కాసిల్‌ఫోర్టికి యీశాన్యంగా ఉంది. కాబట్టి నూయి దాటి బ్రిటిషుసేన ఒకమైలు ముందుకు పోయినది. పైజెప్పిన పర్వతప్రదేశం కాకుండా మరి రెండు ఉన్నత పర్వత ప్రదేశాలను కూడా ఆక్రమించెను.

కాసినో ప్రాంతం దగ్గర జర్మనులు నిర్మించుకొన్న గస్తావు దుర్గశ్రేణి నుంచి ఉత్తర ప్రాంతానికి జర్మనుసేన విశేషంగా కదలిపోవుటలేదు. రాత్రి చీకటి మరుగున స్వల్పంగా ఏదైన జర్మనుసేన ఉత్తరముగా పోకూ ఉండవచ్చును.

ఆంజియో దక్షిణంగా కోస్తాపెంట బ్రిటిషు యుద్ధనావలు తిరుగుచూ, ఫిరంగులను కోస్తా ప్రాంతం మీదకు కాల్చుచున్నవి.

రోమునగరంలో సాయంత్రం 6 గంటలైనది మొదలుకొని తెల్లవారు ఝామున 6 గంటలవరకు జనులెవ్వరూ తిరుగరాదని కర్ఫ్యూ ఉత్తరవు అమలుపరచబడినది.

ఇటలీ యీశాన్య ప్రాంతం మీదకు మిత్రవిమానాలు దాడిచేసి బాంబులు వేసినవి 36 జర్మనువిమానాలు ధ్వంసమైనవి. మిత్రవిమానం ఒక్కటి మాత్రమే నష్టమైనది.

బ్రన్స్విక్‌పై అమెరికను విమానదాడి

గతవారపు విమాన నష్టాలు

లండను, జనవరి 30:— ఈ వారంలో జర్మనులు 292 విమానాలు, మిత్రదేశాలవారు 197 విమానాలు నష్టపడిరి. యారోపుమీద 124 జర్మను విమానాలను అమెరికా వైమానికులు పడగొట్టిరి. ఆర్. ఏ. యఫ్. వారు 29 శత్రువిమానాలను కూల్చిరి. ఆర్. ఏ. యఫ్. వారివి 103 విమానాలు 56 అమెరికను విమానాలు నష్టమైనవి. మధ్యధరా ప్రాంతాలలో జర్మనులు 130 విమానాలను గోల్పోయిరి. అమెరికా బ్రిటను దేశాలవి 32 విమానాలు మాత్రమే నష్టమయ్యెను. మధ్యప్రాచ్యంలో 6 జర్మనువిమానాలు కూల్చబడెను. అక్కడ ఒక మిత్రవిమానం మాత్రమే నష్టమయ్యెను. ఇండియా బర్మారంగాలలో అయిదు విమానాలను మిత్రదేశాలవారు గోల్పోయిరి. ఈ చోట్లలో శత్రువు ఒక విమానమును కూడా నష్టపడలేదు.

బ్రిటనుమీద 3 జర్మనువిమానాలను ఆర్. ఏ. యఫ్. వారు తునుకట్టి నష్టంలేకుండా కూల్చిరి.

ఉత్తర ఫ్రాన్సుపై విమానయుద్ధం

బ్రిటిషు విమానాలు ప్యారిస్ ప్రాంతంమీద దాడిచేసి తిరిగి వచ్చుచుండగా ఉత్తర ఫ్రాన్సుమీద శత్రువిమానాలతో యుద్ధం జరిగెను. మన విమానాలు తమకెట్టి నష్టంలేకుండా 12 శత్రువిమానాలను ధ్వంసం చేసి అనేక శత్రువిమానాలను పెడగొట్టెను.

బ్రన్స్విక్‌పై అమెరికను విమానదాడి

బ్రన్స్విక్, ఫ్రాంకోపోర్టులమీద 800 పైగా అమెరికను విమానాలు ఫైటరు విమానాల సహాయ్యంతో వెళ్లి నిన్నటిరోజున భీకరమగుదాడి సాగించినవి. మిత్రవిమానాలను అటకాయించవచ్చిన జర్మను విమానాలలో సుమారు 100 విమానాలను నాశమొనర్చెను. బాంబు జబ్బులవల్ల బ్రన్స్విక్, ఫ్రాంకోపోర్టులందలి ఫ్యాక్టరీలకు విశేషనష్టం కలిగెను.

రూజువెల్టు పుట్టినరోజు కానుక!

వాషింగటను, జనవరి 31:— ప్రెసిడెంటు రూజువెల్టు పుట్టినరోజు గనుక నిన్న 240 వేల డాలరులు కానుకగా ఆయనకు హార్టు విక్టరీ ప్రభ్వి సమర్పించెను. శిశువుల పక్షపాతముల చికిత్సకై వైద్యశాలలను నెలకొల్పుటకు యీ మొత్తం యివ్వబడెను. ఒక ఫిల్ము ను ప్రదర్శించుటవల్ల వచ్చిన నికరలాభం ఇది.

క్రిప్పుసూచనల పునరుద్ధరణ

నిమ్నజాతుల ఆక్షేపణ

కాన్పూరు, జనవరి 30:— గతరాత్రి మూడుగంటలు చర్చించిన మీదట విషయనిర్ణయసభవారు గావించిన తీర్మానములన్నిటిని నేడు అ. భా. నిమ్నజాతులసభవా రామోదించిరి. సభవారు గావించిన ముఖ్యతీర్మానములు క్రిప్పుసూచనలకును, బెంగాలులో నిమ్నజాతులకు చేయదగిన సహాయమునకును, యుద్ధానంతర పునర్నిర్మాణ సూచనలకును సంబంధించి యుండెను.

క్రిప్పుసూచనలకు ప్రతిఘటన

క్రిప్పుసూచనలవిషయమై సభవా రీక్రింది తీర్మానము గావించిరి:—

క్రిప్పుసూచనలు నిమ్నజాతుల క్షేమమును భంగపరుచునవిగా నున్నవి. నిమ్నజాతుల ఆమోదమును పొందని రాజ్యాంగ విధానమును బలవంతముగా వారిపై నంటగట్టరని బ్రిటిషు ప్రభుత్వ పక్షమున రాజప్రతినిధి 1940 సం॥ ఆగస్టులో గావించిన వాగ్దానమునకు గూడ అవి వ్యతిరేకము.

తాత్కాలికముగా నేర్పరుపబడు కార్యవర్గములో నిమ్నజాతుల ప్రాతినిధ్యమునకు యేర్పాటు లేకపోవుటచేతను, భావి రాజ్యాంగవిధాన నిర్మాణము ప్రజాప్రతినిధి పరిషత్తుకు వదలివేయబడి యుండుటవల్లను సభవారు క్రిప్పుసూచనలకు ప్రతికూలముగా నున్నారు. కేంద్ర, రాష్ట్రీయ కార్యవర్గములలో నిమ్నజాతులకు తగిన ప్రాతినిధ్య మేర్పడునట్లు సూచనలను మార్చనియెడల నిమ్నజాతులు వానిని తీవ్రముగా ప్రతిఘటింతురు. కాంగ్రెసువారు సూచించినట్టియు, క్రిప్పు అంగీకరించినట్టి ప్రజాప్రతినిధి పరిషత్తుకు భావిరాజ్యాంగవిధాన నిర్మాణమునువదలి వేయుచో అధికసంఖ్యాకులుగానున్నట్టియు, నిమ్నజాతులను అణచివేయుచున్నట్టి సవర్ణ హిందువులు రాజ్యాంగ విధానమును తయారు చేసినవా రగుదురు

నాగపూరుతీర్మానములు

1941 సం॥లో సభవారు నాగపూరులో గావించిన తీర్మానముల నాధారము చేసికొని రాజకీయ సమస్యను పరిష్కరింపవలెనని సభవారు తీర్మానించిరి.

ఇండియా ప్రభుత్వమువారి మార్గమునుపరించి, రాష్ట్రీయ ప్రభుత్వోద్యోగములలో నిమ్నజాతుల దామాషాను, నిమ్నజాతుల విద్యకై ధనమును నిర్ణయింపవలె నని సభవారు కోరిరి.

నిమ్నజాతుల ఆర్థిక స్థితిని బాగుపరుపని యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమము కేవలము హాస్యాస్పదము, నిష్ప్రయోజనము నగునని సభవారు తీర్మానించిరి.

బెంగాలు నిమ్నజాతులకు సహాయము

బెంగాలులో నిమ్నజాతులకు బెంగాలు ప్రభుత్వముగాని, రిలీఫుకమిటీలుగాని తగిన సహాయము చేయనందుకు సభవారు సంతాపము వెలిబుచ్చిరి. నిమ్నజాతుల సహాయమునకై ప్రత్యేకచర్య గైకొనవలసిన ఆవశ్యకతను నిమ్నజాతిమంత్రియు, నిమ్నజాతి శాసనసభ్యులును ప్రభుత్వమున కెరిగింపవలెనని కోరిరి.

వైస్రాయులో చేరుటకు నిమ్నజాతులకు గల ప్రతిబంధకములను తొలగింపవలెనని సభవారు కోరిరి.

కీ॥ శే॥ ఎం. సి. రాజాగారి మరణమునకు సంతాపము తెలుపు తీర్మానమును ప్రారంభమున అధ్యక్షుడు శ్రీ శివరాజ్ గారు ప్రతిపాదింపగా సభవా రామోదించిరి.

నేటి సాయంకాలము ఆమోదింపబడిన తీర్మానములపై ప్రసంగించిన ఉపన్యాసకులు వివిధరాష్ట్రములలో నిమ్నజాతులవారికి కల్గుచున్న యిబ్బందులను వివరించి, అందరు నిమ్నజాతుల కేంద్ర సంస్థయగు షెడ్యూల్టు క్లాసెసు ఫెడరేషనులో చేరవలెనని కోరిరి.

ఏనుగవెల్లి రేషను అడిగింది!

అహమదాబాద్, జనవరి 30:— రేషనింగ్ వస్తోందనితెలిసి ఇక్కడి స్వామి నారాయణులయ ఏనుగ స్వయంగా కలెక్టరుదర్శనం చేసుకొని రేషనుకోసం దరఖాస్తును తొండంతో అందించింది. "యుద్ధమున్నాళ్లలో మానిధి విదితమే. రేషనింగ్‌లో నాలాంటి పోరూ వాయీ లేని మూగజీవాలను రేషుబోటి వారొకరుంటు కని పెట్టాలి. ముఖ్యంగా నా విషయం దయతో పరిశీలించాలి!" అని ఆ దరఖాస్తులో తెలుపుపంది.

కలెక్టరు అంగీకరించి దాని దరఖాస్తును దయతో పరిశీలించి దానికిసరిపడిన గోధుమపిండిని పుంచవలసిందనీ, అందువల్ల మామూలు జనానికి నష్టములు తగ్గకుండా గూడా చూడాలెనని ఫుడ్ కంట్రోలరుకు సిఫారసు చేశాడు.

హిందూమతమును విడనాడుడు

నిమ్నజాతులకు డా॥ అంబేడ్కరు హితవు

నేడు నిమ్నజాతులసభలో నుపన్యసించుచు డా॥ అంబేడ్కరుగారిట్లు చెప్పిరి:-

భారతస్వతంత్రభారతదేశములో మనము పరిపాలకులముగా నుండుమని తీర్మానించుకొనవలెను. ఇతరులకు మనము లొంగియుండుదుమని, ఇతరులకు సేవకులముగా నుండుస్థితిని మనము నిరాకరింపవలెను. స్వరాజ్యప్రభుత్వములో హిందువులు, మహమ్మదీయులు, నిమ్నజాతులు అధికారమును పంచుకొనవలెనని కోరుదు. బహుశ మరికొంతకాలపై అధికారము సెరపురోజులు గతించినవి. నిమ్నజాతులు తమూక్కులకై పోరాడ కృతనిశ్చయులైయున్నారు. దేశపరిపాలనలో తమకు తగిన పాలుభాగంగవలెనని కోరవారు కృతనిశ్చయులైయున్నారు. రాజకీయాధికారము మనచేతులలోనున్న గాని బీదలను నిమ్నజాతుల స్థితిని అభివృద్ధిచేయ వీలులేదు. సనివారికి కనీసము నెలకు 30 రూపాయలు కూలి గారంటీచేయ వీలగురోజువచ్చునని ఆశించుచున్నాను. పనివారికి తగినయింట్లు, పింఛములు, వార్ధక్యభీమాలు యేర్పరుపవీలగునని ఆశించుచున్నాను. దేశపరిపాలనలో మనమాట చెల్లుబడియైనగాని యిట్టిసంస్కరణలను మనపెట్లు ప్రవేశపెట్టగలము?

నిమ్నజాతుల స్వాతంత్ర్యము యొక్కువ ముఖ్యము

కాంగ్రెసులో చేరవలసినదని తన్నుకోరు నిమర్శకులకు సమాధానము చెప్పుచు అంబేడ్కరుగారిట్లుచెప్పిరి:—

రెండు వేలేండ్లకు పైగా యితరుల అధికారముక్రింద నుండి, అనేక యిబ్బందులకు, హింసలకు గురియగుచున్న నిమ్నజాతుల స్వాతంత్ర్యము యొక్కువ ముఖ్యమని నేను భావించుచున్నాను. స్వరాజ్యమునకు కృషి చేయుటకంటె స్వీయ సంఘాభివృద్ధికి కృషి చేయుటెక్కువ ముఖ్యమని తలచుచున్నాను. నిమ్నజాతులను అభివృద్ధిచేయు బాధ్యతను యే నాయకుడైనను అంగీకరించుచో నాతైఖరిని విచారించుకొనసిద్ధముగా నున్నాను. వర్ణభేదములను, మతభేదములను పాటించు యే నాయకుని నేను అంగీకరింపజాలను. మనకష్టములకు ముఖ్య కారణమేదో ప్రజలు నిచారింపవలెను. హిందూధర్మమే మనకష్టముల కన్నిటికిని కారణము. అన్ని మతములలో ఒక్క హిందూమతమే వర్ణ వివక్షతను, అస్పృశ్యతను అంగీకరించుచున్నది. ఈ వర్ణ వివక్షత నాశయించుకొనియే సవర్ణులు అవర్ణులను నానా యిబ్బందులు పెట్టుచున్నారు. ఇప్పటికిగూడ గ్రామాదులలో ఆత్మగౌరవముతో మనము బ్రతుక వీలులేకున్నది. కనుక మనము హిందూమతమును విడనాడవలెను. ఇట్టి అవమానములనుండి యింకను మనము భరించుచుండుట నాకు ఆశ్చర్యము కలిగించుచున్నది. నిమ్నజాతులు తమ బలముపై నాధారపడవలెను. ఇతరులకంటె తాము తక్కువను భావముగ విడనాడవలెను.

ఆహారస్థితి, రాజకీయ ఖైదీల విడుదల

ఒరిస్సా ప్రధాని పట్లాకిమిడి మహారాజు ప్రకటన

కటకం, జనవరి 30:— ఒరిస్సాలో ఆహారపరిస్థితిని గూర్చియు, క్రమంగా రాజకీయఖైదీల విడుదలను గూర్చియు శ్రీ పట్లాకిమిడి మహారాజుగారు యీ క్రింది ముఖ్య ప్రకటన గావించియున్నారు.

ఒరిస్సాలో గత సంవత్సరంలో వలె మళ్ళీ ఆహారభావం సంభవించకుండునట్లు మాటుటకు ఒరిస్సాప్రభుత్వం తగుచర్యలు తీసుకొంటున్నది. ఆహారవిధానమును గూర్చి సలహా యిచ్చుటకు శాసనసభ్యుల కమిటీ నొకదానిని కూడా ప్రభుత్వం ఏర్పరిచి యున్నది. ఆ కమిటీవారు యిప్పటికే తమ సలహాలు ప్రారంభించి, ఆహారధాన్యాలు నిల్వకాకుండుటకు, పంచుటకు, అక్రమనిలవ, అధిక లాభాలు నిరోధించుటకు రేషనింగు అమలు పరుచుటకు పూనియున్నారు.

ఇండియా ప్రజలలో ఐక్యత పెంపొందించు, ఇండియా రక్షణ విషయమున ఆసక్తి గలవారందరిని ఏకమొనర్చే ఉద్దేశ్యంతో క్రమేణ ఫాసిస్టు ప్రతిఘాతులు రద్దు రాజకీయ ఖైదీలను విడుదల చేయు విధానమును ప్రభుత్వం అవలంబిస్తున్నది.

అమెరికను సైనిక నష్టం

వాషింగటను, జనవరి 31:— ఇంతవరకును యుద్ధరంగములలో నెరసిన 1,46,186 మంది అమెరికను సైనికులకు అపాయము కలిగినది. 33,153 మంది హతులైరి. 49,518 గాయపడిరి. 63,617 మంది కన్పించుటలేదు. 29,898 యుద్ధఖైదీలుగా పట్టుపడిరి.

వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి

భూమితనఖా బ్యాంకులసభ తీర్మానాలు

మదరాసు, జనవరి 31:— మదరాసు రాష్ట్ర భూమితనఖా బ్యాంకుల 14 వ వార్షిక సమావేశం మధ్యాహ్నము 2 గం॥ తిరిగి సమావేశమయినపుడు యీడిగు వతీర్మానములు గావించబడెను.

"వర్షాధారపు భూములపై ఋణములిచ్చునపుడు వాటికి విలువకట్టుట ప్రస్తుత విలువనుబట్టి మూల్యం నిర్ణయించాలి, లేదా ప్రస్తుతం అంగీకరించుచున్న విలువకన్న యెక్కువవిలువ నిర్ణయించాలి."

"500 లకు లోబడిన ఋణములగూర్చిన ఫైళ్లను సబ్‌రిజిస్ట్రారు సరాసరి కేంద్ర భూతనఖాబ్యాంకునకు పంపవలెను,"

"ప్రైమరీబ్యాంకులలో ఒత్తిడిగు నిధి, ప్రజోపయోగనిధి, సిబ్బందికి బోనసు, కార్యదర్శులకు ప్రతిఫలంనిధి మున్నగునవి యేర్పాటుచేయుటకు వీలాసంగవలెను.

"ప్రభుత్వంవారి సస్యాభివృద్ధి కార్యక్రమంప్రకారం వ్యవసాయం యెక్కువగ ప్రోత్సహించుటకు వీలగుచోట్ల విద్యుచ్ఛక్తి క్రొత్తకనెక్షనులు ప్రభుత్వంవారు సంగవలెను." అను తీర్మానం కన్నెపల్లి సత్యనారాయణగారు ప్రతిపాదించగ ఏకగ్రీవంగా ఆమోదించబడెను.

మధ్యాహ్నం భోజనాలు, సాయంకాలం అల్పాహారములను బ్యాంకువారే యేర్పాటు చేసిరి.

సాయంకాలం సబ్‌రిజిస్ట్రారు టి. ఎ. రామలింగ చెట్టిగారి జాయాపటమును బహిరంగపరచుచు, యీ బ్యాంకు స్థాపించిన కీ. శే. ఎం. రామచంద్రరావుగారి స్థానమున చెట్టిగారు యీ బ్యాంకు అధ్యక్షులుగ కడు సమర్థతతో నిర్వహించిరనియు, వారు పేరుకి అనేక ఉద్యోగాలను స్వీకరించుటే గాక, మన స్వార్థిగ ఒళ్లువంచి పనిచేసే సేవాయకులనియు చెప్పి సహకారోద్యమమునకు వారు చేసిన సేవను కొనియాడిరి.

శ్రీ వాడ్రేవు రామమూర్తిగారు, రా. బ. సి. గోపాలమీననుగారి ఛాయాపటమును బహిర్గత మొనరించుచు, మీననుగారు యీ బ్యాంకు స్థాపింపబడినదాది నిరితివరకు ఉపాధ్యక్షులుగ నుండి బ్యాంకు అభివృద్ధికి కారకులని చెలిపిరి. మదరాసు భూమితనఖా బ్యాంకు ఇండియా అంతటికి నిగాక, చీనాకుగూడ ఆదర్శనీయంగా నుండుటకు మీననుగారివంటి సమర్థుల కార్యదీక్షయే కారణమనిరి.

శ్రీకాకుళంతుపానునష్టం

రూ. 1,33,000 సహాయం

మదరాసు, జనవరి 31:— ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—

నవంబరులో తుపాను వచ్చినపుడు విశాఖపట్నం జిల్లాలో పూరియిండ్లు చాలపడిపోయినట్లు, 27,152 యిండ్లు యజమానులు సహాయం కోరినట్లు, తెలియవచ్చెను. రెవెన్యూబోర్డువారి శిఫార్సులను అంగీకరించి ప్రభుత్వంవారు రూ. 1,38,000 ఖర్చు మంజూరుచేసిరి. అందుండి ఇంటికి రూ. 5 (చెట్లకు విలువ చేర్చి) సహాయంగా యివ్వమనిరి. రూ. 15,000 విలువగల స్థాంపుడు వస్త్రాలు పంపెదరు. రూ. 2625 ఖర్చుతో పేదవారికి ధాన్యంయిత్తురు. నవంబరులో రూ. 12000 సహాయంకొరకు ఇచ్చియుండిరి.

బొంబాయి ఆంధ్ర రిలీఫుకమిటీ సహాయము

బొంబాయి, జనవరి 29:— బొంబాయి ఆంధ్ర రిలీఫుకమిటీవారు శ్రీకాకుళం తుపాను బాధితులకు సహాయము నిమిత్తము 7 గజాల చీరలు 1000, 3½ గజాల ధోవతులు 1000, చొక్కాలు చిన్నకోట్లు కలిసి 2000, ఆడపిల్లలకు గౌనులు 500, సువారు రు. 8100/-ల సరకును పంపుచున్నారు. రైలులో బుకింగు దొరకగానే శ్రీకాకుళమునకు రవాణా చేయబడును.

బొంబాయి ఆంధ్ర నాయకులు

బెజవాడలో సన్మానం

బెజవాడ, జనవరి 31:— శ్రీ బి. సూర్యమంతరావుగారు, బొంబాయి ఆంధ్రమహాసభాధ్యక్షుల

స్వలాభాపేక్షను వదలి పరోపకారులు కావాలి

వైశ్యసంఘమునకు సుబ్బరాయ శ్రేష్ఠిగారి హితవు

అనంతపురంజిల్లా వైశ్యమహాజనసభ అధ్యక్షోపన్యాసం

అనంతపురం, జనవరి 31:—

అనంతపురంజిల్లా ఆర్యవైశ్య మహాసభ శ్రీ రాజా పెద్ద సుబ్బరాయుడు శ్రేష్ఠిగారి అధ్యక్షతను ప్రారంభమైనది. వర్తకప్రముఖులు అనేకమంది సమావేశమునకు హాజరైరి. అధ్యక్షుల వారు వైశ్యసంఘాభివృద్ధికి, సంస్కరణకు అనేకసూచనలు చేసిరి.

ప్రస్తుత కాలపరిస్థితి సంగ్రామ వ్యూహములచేత జుట్టబడి ప్రపంచమంతా నూర్మములను దాస్యమును బొందిన భీకరమగుచున్నది.

యుద్ధము పీడ

స్వదేశమునకు ప్రళయంకరములగు సంగ్రామములచేతను, పదార్థముల ఉత్పత్తి క్రయవిక్రయముల డాంబికములకును మానవులు వర్ణింపరాని మనోవ్యథకు గురియగుచున్నారు. యుద్ధము తటస్థించి దీవులను గగ్గోలు పెట్టుచున్నది. పెక్కు పరిసరముల ధాన్యాదులు సక్రమముగా పండక పైరు పసకాలవర్షములు లేమి నశించిపోయినవి. దీవులు ధాన్యము లభింపక యిబ్బందులు పడుచున్నారు. వారిని ఈ కరువునుండి రక్షించవలెను. వర్తకమే ప్రధానవృత్తిగ గల మనము ఈ సమయములో మన ధర్మమును నిర్వహించినచో అని మనకెప్పుడును కళంకమై యుండగలదు.

దేశము తిండి లేక మాడుచుండగా వర్తకులు ఎక్కువ లాభములు తీసుకొనిరను అపవాదమునకు మనసంఘము గురికాకూడదు.

కృషి-దాని ప్రయోజకత

పూర్వము వైశ్యులు కృషిని తమ వృత్తులలో నొకదానిగ భావించి పంటలను బండించెడివారు. సమయ మెరిగి యా ధాన్యముల నెల్లరకు నమ్మెడువారు. యిప్పుడు మనవా రావిషయములను దలంచుట లేదు. మరియు గొందరు కృషిని హేయముగ జూచుచున్నారు. అది పొరపాటనక తప్పదు. జీవనాధారమగు వృత్తులలో కృషి మొట్టమొదటిదియును, గౌరవ వృత్తియు, అత్యావశ్యకమైనదియు నగుటచేమిక్కిలి ముఖ్యము కావున మనవారు కష్టకృషి నవలంబింపవలయునని నా యుద్దేశము.

వాణిజ్యం

వాణిజ్యాభివృద్ధిని గట్టిపరచవలసిన మొదట బ్యాంకులను స్థాపించవలయును. గొప్ప గొప్ప యంత్రశాలలను సహకార పద్ధతులపై స్థాపించవలయును. కర్మాగార సృష్టిచే మనకును, మన దేశమునకును మిక్కిలి లాభము కలుగును. నేడీ యంత్రములు విరివిగా లేనందువల్ల గట్టిగ యిబ్బందులు మనవారు గ్రహించియే యుందురు.

పరిశ్రమలు: ప్రభుత్వసహాయం

ఏ దేశమునందుగాని పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వసహాయ మత్యావశ్యకము. ప్రత్యేకముగను, పరోక్షముగను ప్రభుత్వము సర్వతోముఖావరణము చూపినచో జాతీయపరిశ్రమలు అభివృద్ధిపొందు నోయాయము అభివృద్ధికాగలదు.

ఆంధ్రదేశమున పెద్దపరిశ్రమల యభివృద్ధికి వసతులు గలవు. ప్రజలపెట్టుబడితో కొన్ని పరిశ్రమలు ప్రారంభింపబడినవి. కాని ఏ దొక్క పరిశ్రమయు ఆదర్శప్రాయముగ పనిచేయుటలేదు. విశాఖపట్నంజిల్లా యందు నారమిల్లు స్థాపింపబడినది. అనతి కాలములోనే ఆంగ్లేయ యాజమాన్యము నుండి తొలగిపోయినది. రాజమండ్రిలో చేపరుమిల్లు, పళాసపేట, పుర్యాగులం దలి చక్కెరమిల్లులు తగినరీతి లాభసాటిగ పనిచేయుచున్నవనువార్త వినబడుటలేదు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రమున్నచో ఆంధ్రదేశ మందలి పరిశ్రమలకు సంరక్షణ లభించి యుండెడిది.

ప్రత్యేకరాష్ట్రం

మనకు ప్రత్యేకరాష్ట్రము వచ్చినగాని ప్రాంతపుల నిర్మాణము, ఆర్థికాభివృద్ధియు జేయజాలవు. భాషాప్రయుక్తరాష్ట్రము లేర్పడిన్న వారివారి రాష్ట్రభాషలకు సయితము వ్యాప్తి పొందగలదని నిజము.

ఆంగ్లభాషా పరిచయమునేని ప్రజలకు రాజ్యాంగ వ్యవహారములలో బాల్గొనవలయు నన్న చాలినంత యవకాశము లభించుటలేదు. కావున ఆంధ్రరాష్ట్ర సంధానము మన గమ్యస్థానమని యెరుంగవలయును.

విద్య

ఇంతవరకును మనసంఘము వున్నతవిద్య యెడల విముఖులై ధనమును వ్యయనియోగము చేయుచున్నట్లు తెలియక అపాత్రమైన దానములు వేసకపేలు చేసియున్నది. మనసంఘములో విద్యార్థుల సంఖ్య బహుస్వల్పము. మనలో వున్నతవిద్య నభ్యసించుకొన్న కొద్ది మందిధనికులు సుఖ్యోగా పేరుతో చదివిన వారే యని చెప్పవచ్చును. వారి కుద్యోగములు దొరకక ధనాభావముచే స్వతంత్రజీవనోపాయము దొరకక నిరుద్యోగులై నిరుపయోగులైయున్నారు.

మన యువకులను ఉన్నతవిద్య నభ్యసించునట్లు చేసి మేధావంతులను విదేశములకు బంపి యన్నట కృషి, వాణిజ్యాదిపరిశ్రమలకు సంబంధించిన శాస్త్రములలో వారితేర వచ్చినవారలకు స్వతంత్రజీవనోపాధిని కలిగించుటకై వల్లయి ధనసహాయము చేయగలగుటకు మనసంఘము ప్రత్యేకముగ సహకార సంఘములు స్థాపింపవలయును. వాణిజ్యమునకుగాని పరిశ్రమ లభివృద్ధిచేయుటకుగాని యున్నతవిద్య ముఖ్యావసరము. మన బాలబాలికలకు ఆంధ్రమునతో బాటు సంస్కృతము, హిందీ, ఇంగ్లీషు మొదలగు భాషలను నేర్పింపవలయును.

దేహారోగ్యము

విద్యాభివృద్ధమునకును, వాణిజ్యమునకును, కృషికిని ముఖ్యం దేహారోగ్యబలము. బలము లేనపుడు సౌందర్యమును లేదు. మనవికాశము నంతగొప్పగా నుండదు. కావున ప్రత్యేకముగ వ్యాయామశాలలను నెలకొల్పవలయును. యువకులందరిని వ్యాయామమునకు ప్రోత్సహించవలసి యున్నది.

మనము చేయు వ్యాపారములపైని రుసుముల విధించుటకీత్యా కొంత ద్రవ్యమును చేర్చి దానిని పూర్తిగా పురాతనకాల పద్ధతులందు నిరుపయోగము చేయక కొంత భాగము విద్యకును విద్యార్థినిలయములకును ప్రత్యేకించవలసియున్నది.

మన సంఘమునందలి కవి పండితులను ముఖ్యముగా నాదరింపవలయును. దేశోన్నతిని సంఘాభ్యుదయమునకును పాటుపడు వార్తాపత్రికల పోషింపవలయును. ప్రత్యేకముగా మన సంఘోన్నతికై పాటుపడు వైశ్యపత్రికలను సర్వవిధాల ప్రోత్సహించుట మన కనీస ధర్మము:

బియ్యం రేషనుడిపోలు

హిందూపురము, జనవరి 26:

ఈ మునిసిపాలిటీయందు ప్రవేశపెట్టబడిన బియ్యపు రేషనింగు సందర్భమున, పురములోని ప్రజలకు బియ్యము-విక్రయించను అనంతపురము జిల్లాఅధికారులనుండి నిన్నటిరోజు పూర్తిగా కో-ఆపరేటివు స్టోర్సువారికే ఉత్తరువులు వచ్చియున్నవి.

ఇదివరకే స్థానిక కో-ఆపరేటివు స్టోర్సువారు పుర ముఖ్యప్రదేశాల్లో బియ్యం విక్రయించను 10 డిపోలను ఏర్పాటు చేసియున్నారు.

తిరుత్తని

జనవరి 26: మొన్నటిదినము చిత్తూరుజిల్లాలోని తిరుత్తనికి కొలది మారమునందెడి పంచిపప్పు అను నామాంతరముగల ధరణి వరాహపురమందలి వన్నియజాతికి చెందిన కుటుంబీకులలో వీరులయందు పిల్లవాండ్రాడుకొనుచుండిన ఆటల సందర్భమున చెలరేగిన వ్యవహారములయందు పెద్దవారునపాల్గొని సంపులుగ చేరి కర్రలతో తీవ్రముగ కొట్టుకొన్నందున సుమారియవదియారేండ్ల ఈడుగల వన్నియ కుప్పుసామిరెడ్డి యనువతడు మరణించినాడనియు ముగ్గురికి బలమగు దెబ్బలు తగిలినవనియు తెలియుచున్నది.

రెండు పక్షములలోను యింకను అనేకులకు దెబ్బలు తగిలినట్లు చెప్పుచున్నారు. ఈసందర్భమున స్థానిక పోలీసులు ఇరువురును అరెస్టుగావించి స్థానిక సబ్ జైలునందుంచి దర్యాప్తుగావించుచున్నారు.

బెజవాడ

జనవరి 27: వి. యల్. ఆర్. మెమోరియల్ క్లబ్ మూడవవార్షికోత్సవము బెజవాడ శ్రీ కన్యకాపరమేశ్వరి విస్సంపేట్టె వెంకటరత్నం హిందూహైస్కూలు ఆవరణములో శ్రీ దర్శి రంగయ్య చెట్టి శ్రీనివాసి పల్ డిస్ట్రిక్టు మునసబుగారి అగ్రాసనాధిపత్యముక్రింద జరుపబడినది. రావు బహదూరు ఆలపాటి కుటుంబరావు శ్రేష్ఠిగారు, క్లబ్ గతసంవత్సర జాయింటు కార్యదర్శి అయిన తమ్మన నారాయణమూర్తిగారి కుమార్తె చినవెంకటసుబ్బారావుగారి భాగ్యాపటము బహిర్గతము చేయుచు రు 101-0-0 క్లబ్బుకు విరాళము నొసగిరి.

నందికొట్కూరులో సభ నిషేధం

నందికొట్కూరు, జనవరి 27:

కర్నూలుజిల్లా నందికొట్కూరులో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటుచేసిన ఊరేగింపు బహిరంగ సభను పోలీసులు జరుగనీయకుండా నిన్న నిషేధించిరి. అయినను సంఘ సభ్యులు అభిమానులు స్వాతంత్ర్య ప్రమాణమును పార్టీ ఆఫీసులో తీసుకొనిరి.

కీ॥ శే॥ చంద్రశేఖరరావు

గుంటూరు, జనవరి 28:

"ఆంధ్ర" ఆదర్శ తేజగరిలో వెలుగుచున్న చంద్రశేఖరరావు, అను కష్టజీవుడు, తీవ్రమైన మలేరియా జ్వరముచే బాధపడి నిన్న చనిపోయెను. అతని గౌరవార్థము ఆంధ్రవిశ్వవిద్యాలయ కళాశాల అర్ధదినము మూయబడియుండెను. కీ॥ శే॥ చంద్రశేఖరరావుగారు కీ॥ శే॥ డా. హనుమంతరావు (బెజవాడ) గారి కుమారుడు.

చిల్లర వ్యాపారస్థుల ఇబ్బందులు

ప్రభుత్వమువారి బట్టల కంట్రోలు ఆర్డరు వలన చిల్లరగా అమ్మువర్తకులకు అనేక కష్టములు గలుగుచున్నవి. ప్రభుత్వమువారు నిర్ణయించిన కంట్రోలు చిల్లర రేటుకు లోపల వెలకు దయకు దొరుకుట దుర్లభముగా నున్నపుడు చిల్లరవర్తకుడు జరుగు మార్గ మెట్లో తోచదు.

ఇది యిట్లుండ ప్రభుత్వమువారు నవంబరి గజములు లెఖలు తేల్చి పంపునిబంధనలో చిల్లరవర్తకులనుగూర్చి చెప్పుట మాని చిల్లరవర్తకులపరుగూడ చెబ్బ తగులుచున్నది. ప్రస్తుత కంట్రోలు పరిస్థితులలో చేయుచున్న వ్యాపారమునకు భుక్తికి వలయు లాభముకూడ లభించుట కష్టసాధ్యము. ఇటువంటి సమయమున చిల్లరవర్తకుడు లెఖ పనిచేయుటకు ప్రత్యేక సమస్తాను పెట్టుకొనగలడా? గనుక చిల్లరవర్తకమునకు గలిగిన ఈ యిబ్బందులను తొలగించగలందులకు ప్రభుత్వమువారిని కోరుచున్నాను.

గ్రంథి ఆదినారాయణగుప్త,
జాయింటు సెక్రటరి, క్లాత్ రిటైల్ డీలర్సు అసోసియేషను చీరాల.

* * *

1943 నంలో డిశంబరు నెలనుండి తయారగు మిల్లుబట్టలకు టెక్స్‌టైల్ బోర్డువారు యక్సు మిల్లురేటు, చిల్లరరేటు వేస్తూయున్నారు. కాని మధ్య హోల్‌సేల్ రేటు వేయలేదు. అందువలన హోల్‌సేల్ వ్యాపారస్థులు చిల్లరవ్యాపారస్థులకు, యెన్నిపర్సెంటుమీద అమ్మవలసిది నిర్ధారణ లేనందున మేము వ్యాపారము చేయుట చాల కష్టతరముగా యున్నది. యిప్పటివరకు కొన్నిరకములకే రేట్లు వేసి వచ్చినందున మేము వెళ్ళి హోల్‌సేల్ వ్యాపారస్థులను తానులను అడుగగా టెక్స్‌టైల్ బోర్డుగారు నియమించిన చిల్లరరేటు మీద తాను 1 కి రు 1-0-0 అదనముగా యిచ్చినగాని యివ్వమని చెప్పుచున్నారు. మరియు పెట్టూరుమిల్లు రకములు సెం. 55,58,61,81,88 ర్లు గల లాంక్లాత్ మల్లు రకములకు తా 1 కి చిల్లరరేటుమీద రు 3-0-0 లు, అదనముగ యిచ్చినగాని యివ్వమని చెప్పుచున్నారు. గనుక మేము టెక్స్‌టైల్ బోర్డువారు నియమించిన ధరలను ప్రముఖులకు అందచేయుట చాల కష్టతరముగా యున్నది. మరియు రేట్లు తేనటువంటివన్నీ, ఖర్చు కానటువంటివన్నీ కొన్నిరకములు తీసుకుంటేనేగాని రేట్లు వేసిన పెట్టూరురకములు యివ్వమని చెప్పుచున్నారు. యిందు విషయమై టెక్స్‌టైలు బోర్డువారు ఆలోచించి అమల్ జరిగేటట్లు చేయవలయును. మేము వెళ్ళి అడిగినప్పుడు హోల్‌సేల్ వర్తకులుగాని, యేజంట్లుగాని మేము అడిగిన రకములనే యిప్పించేటట్లు చేయవలయును. యెక్సుమిల్లురేటు, చిల్లరరేటు మధ్య హోల్‌సేల్ రేటు వేయించవలయును.

మోటమర్రి సుబ్బారావు,
శీరాం లక్ష్మణస్వామి,
దేసు వీరబ్రహ్మయ్య.
పేటపాలెం చిల్లర వ్యాపారస్థులు.

* * *

టెక్సుటైలు కమిషనర్ హామీ

పొన్నూరు బట్టలవర్తకుల సంఘాధ్యక్షులు పినపాల నరసింహమూర్తిగారు యిట్లు వ్రాస్తున్నారు:

మిల్లుబట్టల అమ్మకం విషయములో మిల్లు రేటుమీద, నూటికి 20 వంతుల లాభమును మధ్యవర్తకులు పొందవచ్చుననే సూత్రమును అనుసరించి టోకున వర్తకులకు మొత్తం 20% లాభమును దివాండు చేయుచున్నందున, చిల్లరవర్తకులకు లాభము ఏమియు మిగులక, క్లాత్ బ్లాక్‌మార్కెట్టులోనికి పోవలసి వస్తుందని అభిప్రాయపడి, యీ విషయాన్ని టెక్సుటైలు కమిషనరుగారికి తెలియపర్చుచూ, 20% లాభిమును, టోకు వర్తకులమధ్య చిల్లరవర్తకుల మధ్య, పంచవలసిందని కోరియుంటిమి. అందుకు దయతో సానుకూలముగా టెక్సుటైలు కమిషనరుగారు లేఖ వ్రాయుచు, 20% లాభమును, టోకు చిల్లరవర్తకుల కెంతెంత వుండవలెనో నిర్ణయం జరిగినదనియు ప్రభుత్వమువారి ఆమోదము పొందుటతోడనే ప్రకటించెదమనియు తెలియపర్చిరి.

టెక్సు మార్కులేని అద్దకం మిల్లుపట్టలను అమ్మవచ్చునా యని అడుగగా, అట్టి అద్దకందారులు టెక్సు మార్కుపొందుట అవసరమని దెల్పియున్నారు.

కీ॥ శే॥ శ్రీఆదిమూర్తి ఆచారి

జనవరి 29:—తిరుపతిపట్టణ కాంగ్రెసు కార్యదర్శిగా పనిచేసిన శ్రీ వి. ఆదిమూర్తి ఆచారిగారు మొన్నటిదినము తిరుపతిలో చనిపోయినారు.

నెల్లూరుజిల్లా వైతుసంఘం

ఫిబ్రవరి 9 వ తేదీ సంఘ కార్యాలయం (నెల్లూరు) లో కార్యవర్గ సమావేశం జరుగునుందని ఆఫీసు కార్యదర్శి వ్రాస్తున్నారు.

'రాష్ట్రవార్తలు'

రాజమండ్రి

జనవరి 28: నిన్న సాయంకాలము 5 గంటల 15 నిముషములకు 15 గురు సభ్యులచే పిలువబడిన రిక్విషన్ మునిసిపల్ సంఘ సభ, మ్యూజియము హాలులో, చైర్మన్ శ్రీ చుక్కా అప్పలస్వామి గుడిగారి అధ్యక్షతక్రింద సమావేశ మయ్యెను. కొన్ని మార్పులతో బడ్జెట్టును అంగీకరించుటకు 15 గురు సభ్యులుకోరిన మీదటను మునిసిపల్ సంఘ సభ పిలువబడెను.

19 వ తేదిని జరిగిన సభలో బడ్జెట్టు ఆమోదింపబడినందున తిరిగి చర్చింప ఆవసరము లేదని శ్రీ యోహాన్‌గారు పాయింటు ఆఫ్ ఆర్డరును లేవదీసిరి.

చైర్మన్‌గారు పాయింటు ఆఫ్ ఆర్డరును అంగీకరించుచు సభ జరుపవలసిన అగ్యతములేదని నుడివిరి.

సభకు పోలీసువారు హాజరయిరి. (స్వ. వి)

కడపజిల్లా వ్యవసాయశాఖ ఉద్యోగిగా నుండిన శ్రీ పి. యస్. మనియన్, బి. ఎస్. సి. (ఎడింబరో) గారు కొంతకాలము అస్వస్థులగాయుండి 27 గురువారమునాడు కాలధర్మమొందిరి. వీరికి భార్యయు, ఒక పుత్రుడు, ఒక పుత్రికయు కలరు. జిల్లాలో వ్యవసాయాభివృద్ధికై చాలా పాటుపడిరి.

నూలుపై లాభం తగ్గించబడునా?

బెజవాడ, జనవరి 27:

మిల్లు నూలుపై లాభాలు నూటికి 20 నుండి 15 వరకు తగ్గించవలెనను టెక్సుటైలు కంట్రోలు బోర్డువారి శిఫార్సు ఇండియా ప్రభుత్వంవారి అనుమతికై చేదియున్నదని కమిషనరు (బొంబాయి) రాష్ట్రీయ చేనేత సంఘం కార్యదర్శికి వ్రాసిరి.

మదరాసు రేడియో

(1-2-1944 మంగళవారం)

(వి. యు. యం. 211 మీటర్లు.) ఉద. 8-30; కే. వి. జానకి. మ. 1-0 స్త్రీలకై ప్రసారం. 1-40 కీర్తనలు. 2-10 కే. వి. జానకి. 3 0 కీర్తనలు. సా. 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. 5-30 యం. బాపన్నశాస్త్రి. 6-40 జంత్రపమ్మేళనం. 8-0 టి. అభిరామసుందరి (ఫిడేలు) 8-30 రెడ్ క్రాస్ లేడీ వేజల్ ప్రసంగం. (ఢిల్లీనుండి ప్రసారం) 8-45 టి. అభిరామసుందరి (ఫిడేలు) రాత్రి. 10-0 యం. బాపన్నశాస్త్రి.

మదరాసు 2. ఉ. 7-40; మధ్యా. 2-5 తెలుగులో వార్తలు. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

(2-2-1944 బుధవారం)

(వి. యు. యం. 211 మీటర్లు.) ఉద. 8-30 వి. కృష్ణస్వామి (నాగస్వరం) మ. 1-0 డి. శ్రీనివాసాచారి. 2-30 హైస్కూళ్లకై ప్రసారం. సా. 5-30 వి. కృష్ణస్వామి (నాగస్వరం) 7-10 డి. శ్రీనివాసాచారి. 7-45 ఇంకా ఎన్నాళ్లు యీ ప్రాతసంగీతం (తెలుగు ప్రసంగం) 8-0 లలితాంగి వసంతకుమారి. రా. 10-0 ఏ. నారాయణయ్యరు (గోటువాద్యం)

మదరాసు 2. ఉ. 7-40; మధ్యా. 2-5 తెలుగులో వార్తలు. సా. 6-40 బాలురకై పట్టాభిషేకం. తెలుగు హరికథ (శ్రీ యం. సదాశివశాస్త్రి) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

మదరాసు ధరలు

మదరాసు, జనవరి 31:—

చేరుసెనగ: (531 పౌ॥ దా॥ 1 కి పప్పు కోత్తగిడ్డంగులు) ప్రాంతరేటు మెషినుపప్పు రు. స్టాపురేటు డిటో ఆఫీసురేటు 68-2-0 ను 70-8 0 చేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాంతి 500 పౌనుగలది) 1 కి చెక్కురేటు స్టాపురేటు ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సుతోబాటు 168-0-0 ను 169-0-0 కొబ్బరినూనె 38 పౌనుగల డబ్బా 1 కి 19-8-9; కొబ్బరికాయలు (సిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0; రెండో రకం కొబ్బరిచేరు 95-0-0. 105-0-0; ఉమదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది 1 వ రకం 210-0-0.

చక్కెర: రాజాపుర 48-8-9. 49-8-3.

బంగారు, వెండి: జవరసు 1-కి (బోరు ఎర) రు. 49-5-0; నవరసు 1 కి (చిల్లరధర) 49-6-0; పెట్లా బంగారు తులం 71-7-6; గోల్డు మూపాసు 1 కి 70-14-0; సీసపువెండి తులం 100 కి (తెగ) 120-12-0; తులంవెండి 1 కి 1-3-6.

స్వదేశీ మిల్లుసూలు: జపాను పట్టువలె 2 పదరు సూలు (5 పౌనుల కట్ట) 64/2 సిప్పాన్ పంపదరం రు. 38-8-0; సుదరి మిల్లు సూలు 20" నెం. (10 పౌనుల కట్ట) బూడిదరంగు 16-2 0; 40 నెం. (5 పౌనుల కట్ట) బూడిదరంగు 12-4-0; 60 నెం. (5 పౌనులు) బూడిదరంగు 22-0-0 80 నెం. (5 పౌనులు) 32-0-6.

(రోడుంటర్తారు మిల్లుసూలు) మదరాసు ధరలు 20 కంబోడియా (10 పౌ॥ కట్ట) 16-0-0; 20½ కంబోడియా (10 పౌ॥ కట్ట) 15-14-0; 40 నెం. పాచుపేసు (10 పౌ॥) 23-10-6; 40 నెం. పాచుపేసు (10 పౌనుల) స్టాపురేటు: 60 నెం. పచుసు (5 పౌనుల) 22-14-0: 60 నెం. యస్. నాతాని (1 వ రకం) 23-2-0; 80 నెం. పచుసిరు (5 పౌనులు) 33-4-0; 80 నెం. 32-0-0; 100 నెం. పచుసిరు స్టాపురేటు డిటో యితర రకాలు 38-0 0; 28 నెం (10 పౌ) స్టాపురేటు; 30 నెం (10 పౌ) 32 నెం (10 పౌ)

టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

మీటర్‌గేజిలో గుంతకల్లు డిస్ట్రిక్టు

యొక్క దిగువ డాఖలా రెండు సబ్ డివిజనుల మెయిన్ టెనెన్సు కంట్రాక్టుకు సీలువేసిన టెండర్లు చీఫ్ యింజనీరు గారిచే కోరబడుచున్నవి.

(1) గుంతకల్ సబ్ డివిజను, కార్గులైను మీద 119/13 మైలు నుండి (మైనూరు సరిహద్దు హిందూపురం వద్ద) గుంతకల్ వరకున్ను, మెయిన్‌లైన్ మీద గుంతకల్లు నుండి దిగువపెట్టవరకున్ను.

(2) గుంటూరు సబ్ డివిజను, గుంటూరు-మార్కెట్ల బ్రాంచితో సహా, దిగువపెట్టనుండి తాడేపల్లి వరకు.

2. టెండర్లు నిర్ణీత ఫారములలో పంపవలెను. సదరు ఫారములు మద్రాసు, పార్కు టౌను, చీఫ్ యింజనీర్ గారి ఆఫీసులో ఒక్కొక్క సబ్ డివిజనుకు రు 10/-ల వంతున చెల్లించి తీసికొనవచ్చును. ఈ సొమ్ము తిరిగి వాపసు చేయబడదు. టెండర్లు 7-3-1944 మధ్యాహ్నము 12 గం॥లకు మించకుండ, చీఫ్ యింజనీరుగారి ఆఫీసుకు చేరులాగున పంపుకొనవలెను. నిర్ణీతఫారములో లేని యే టెండరు విచారింపబడదు.

ప్రకటన

తెనాలి మునిసిపాలిటీ, తెనాలి

ఇందుమూలమున తెలియపరచున

దేమనగా, 1944-45 సంవత్సరమునకు తెనాలి మునిసిపాలిటీయొక్క ఈ దిగువ స్థలములలో సుంకమును (ఫీజు) వసూలుచేసుకొనే హక్కును తెనాలి మునిసిపల్ కమీషనరుగారివలన ది 7-2-44 తేదీ సోమవారం ఉదయం 10 గం॥లకు తెనాలి మునిసిపల్ ఆఫీసువద్ద వేలము వేయబడును. పాట పాడదలచినవారు తెనాలి మునిసిపల్ ఆఫీసులో ప్రచురణచేయబడిన ది 5-1-44 తేది నోటిఫికేషనులోని షరతులకు బద్ధులై వుండవలెను. సదరు సంవత్సరమునకే మునిసిపాలిటీకి కావలసిన ఈ దిగువ వస్తుసామగ్రిని సప్లయిచేయదలచినవారు సీల్డు టెండర్లను సదరు నోటిఫికేషనులో కనుపరచిన షరతులకు బద్ధులయి ది 7-2-44 తేదీ సాయంత్రం 4 గంటలలోగా తెనాలి మునిసిపల్ ఆఫీసులో కమీషనరు గారికి దాఖలు చేసుకొనవచ్చును.

(ఎ) చేలములు:—(1) కూరగాయల మార్కెటు (2) చేపలమార్కెటు (3) మాంసపు దుకాణము (4) జంతువధశాల (5) జంతువధశాలలోని పదరు (6) బండ్లరొడ్డి (7) బస్‌స్టాండు (8) రబ్బిషువర్గారా (9) మార్కెటుకొట్లు (10) ఊరబెట్టిన మార్జిమలు.

(బి) టెండర్లు:—(1) అచ్చుపని (2) స్టేషనరీ (3) లాంతర్లు, కన్సర్వెన్సీ బండ్లి మరమ్మతు, సప్లయి (4) పాకీబండ్లకు ఎద్దులు, దున్నపోతులున్నూ, ఎండుగడ్డి, జనపకాటె వగైరా సప్లయి.

మునిసిపల్ ఆఫీసు
తెనాలి.
26-1-1944.

(సం) హెచ్. ఎ. ఖాన్,
కమీషనరు,
తెనాలి మునిసిపాలిటీ.

నారింజతొక్కలు కావలెను

ఎండినవిగాని పచ్చివిగాని
ఇంటనే డెలివరీచేయుటకు యెంత స్టాకు వున్నదియు, తెలుపుడు, ఎవరు తెనిపంచ సప్లయిచేయుటకు వీలు వగైరా వివరములతో దిగువ అడ్రసుకు వ్రాయుడు.

నిత్యవర్తకులు.
కేరళ సోప్ ఇన్‌స్టిట్యూటు,
కాలికట్.
K. S. I. No. 4.

నమ్మకమైన, గుణవంతములైన, సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకు స్థలము:
శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,
హెడ్డాఫీసు: ఏలూరు.
కేటలాగు, సలహా ఉచితము.

బహిష్టు మొదటవల్ల నిలిచిపోయిన "రుతుప్రవర్తిని" ఒక్కదినములో గుణపరిచి, ఋతుస్రావమును యథాప్రకారం చక్కచేయును. ఖరీదు రు 2/8 పోస్టేజి అ. 12. "గర్భనిరోధి" "వర్జిత" శాస్త్రమునకు రు 3 కాత్యాయిరం రు 1-8 పోస్టేజి అ. 12.
Kaviraj R. CHAKRAVORTY. (A. P. M.)
24, Debendra Ghose Road, Calcutta.

ఈ అద్భుతమైన ద్రవఔషధాన్ని మీ చర్మ వ్యాధులకు వాడి చూడండి
మీ కిమిట్టులవద్దను బజారులోను దొరుకును.
D.D.D. PRESCRIPTION
డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

Godrej తక్కువ చేసియున్న
గో - ద్రె - జ్
టాయిలెట్ సబ్బుల ఖరీదు

విల్లరగా అమ్మదగు ఒక్కొక్క సబ్బు ఖరీదు ఈ క్రింద చూపబడియుండు విక్రయపు క్రింద యివ్వబడియున్నది. అయితే ఏ బోర్డులను మీరకుండ మరియు జిల్లాలు అవసరపడినచో ప్రత్యేక రేటు ఇవ్వవలసి వుండును. అన్నట్టి ఖరీదులు కొనదగు పెద్దమొత్తములు మీకు.



* నెం. 1. .... 9 అణాలు
* నెం. 2. .... 6½ అణా
సబ్బు .... 4½ అణా
సబ్బు (అతిపలుచైన) 1¼ అణా
శాండల్ ... 5½ అణా
లావెండర్ .... 5½ అణా
స్వామిరి .... 2½ అణా
టర్కిషబాత్... 3 అణాలు
షేవింగ్ స్టిక్.... 7½ అణా
షేవింగ్‌రౌండు 4½ అణా
* నెం. 1 & నెం. 2 ఖరీదులో మార్పు లేదు.

గో ద్రె జ్ సోప్సు, లిమిటెడ్.
స్వదేశీ పనస్పతి టాయిలెట్ సబ్బులు మొట్టమొదట చేసినవారు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.
నోటీసు
శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి ఉత్సవము

యుద్ధపరిస్థితులవలనను, రైళ్ల రాకపోకలు మితపరుపబడుటవల్లను, శ్రీకాళహస్తిలో జరుగు మహాశివరాత్రి ఉత్సవమునకు గానూ పోవు యాత్రీకుల సౌకర్యార్థమై ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేవారు ప్రత్యేకరవాణాలు యేర్పాటు చేయజాలరు. రైల్వేబండ్లలో యేమాత్రము తగ్గింపు తూచబడదు.

మామూలు రైలుబండ్లలోని స్థలమునకు సరిపోవునంతవరకు టికెట్లు జారీచేసిన తరువాత బుకింగు నిలిపివేయబడును గావున ప్రజలకు తమ సౌకర్యముకొరకే శ్రీకాళహస్తికి యీ ఉత్సవమునకై ప్రయాణము చేయవలదని సలహా యొసంగబడుచున్నది.

నేటి ఉత్తమ నాటికలు వెల 1-0-0
నాటికలఎంథాలజీ తెనుగులోఇదేమొదటిది. అన్నిబుక్‌షాపులలోను దొరకును.
సంపాదకులు: శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, ఎం. ఏ. గారు
తెనుగులో నేటివరకూ వచ్చిన తొమ్మండుసరు రచయితల ఉత్తమనాటికల సంపుటము.
వలయువారు, పబ్లిషర్సు, సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

నాన్‌కో
రబ్బర్ వర్క్సు, కోయంబత్తూరు.
ముందు జాగ్రత్త పడితే యెంతో ఆదా అవుతుంది.
మీ టైర్లు, కావ్వాసుయొక్క మొదటి పొర బయటపడకముందే, రీట్రడ్డింగుకు నాన్‌కో రబ్బర్ వర్క్సుకు పంపి జాగ్రత్త చేసుకొనండి.

పాత్రుడుగారి బాలసంజీవిని
లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.
డాక్టరు విల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,
నెం. 7, సారంగపాణి కోయిల్ యీస్టుస్ట్రీటు, కుంభకోణము.
తిరువిసాపల్లి బ్రాంచి: 18, అంజారకోవిధి, తెప్పకుళం.

పునర్యౌవనం పొందేదెట్లా?



తెజూవైన్ చికిత్సవలన యౌవ్వనం తిరిగి పొందవచ్చును, దానిని నేనించవన్నాళ్లు నిగ్రహం కల్గియుండవలెను లేకపోతే దానిని నేనించి ప్రయోజనం లేదు. మొదటిరోజునవే గొప్పగుణం కనిపిస్తుంది. రెండు ఔషధాలున్నవి. ఒకటి లోపలికి పుచ్చుకునేది. రెండవది పైపూతకు. దానిని నేనించు పూర్తి కాలానికి రెజువైన్ అని చెప్పబడును. ఈ రెండుమందుల గుణము మొదటి మోతాదుకే కనిపించును. ఆరోగ్యవంతుడు దీనిని నేనించినచో యౌవ్వన సౌభాగ్యాన్ని పూర్తిగా అనుభవించగలడు. 1(2-56)
పూర్తిమోతాదు రు. 5/- పోస్టేజి 0-11-0 ప్రత్యేకం.
నిగ్రహశక్తిలవారికిమాత్రమే ఔషధము పంపబడును.
అడ్రసు:-AKSIRI DAWA KHANA,
Kalan Mahal (A.P M.) P B. 41, DELHI.
స్టాకిస్టులు: అప్పాఅండ్ కో., మైనాబజారు, మద్రాసు.

అజీర్ణ వ్యాధులందు ఆహారము

జీర్ణకరముగనైనస్థితిలో లేకపోయినదానిని నీరసపెట్టకూడదు.

ఘనరూపమైన, చాల దృఢరూపమైన ఆహారములు, కొప్పిని, ఆరోగ్యమును కలిగించునప్పటికీ శరీరమును పోషించనలేవు.

వాచిన జీర్ణకోశపు లోపలిభాగము నపకారి. తిజేయుచు శరీరమునకు కావలసిన పోషణ నంతయు నిర్వగల ఆహారమును కనుగొనుట ఒక పెద్ద సమస్య. డాక్టర్లును, నర్సులును హార్లిక్స్ ఇట్టి ఆహారమని ఒప్పుకొందురు. హార్లిక్స్ జీర్ణకోశమునకు మిక్కిలి శ్రమ నివ్వక, బలనిర్మాణమునకు వలయు ప్రధానమైన పదార్థములన్నిటిని నీరసించినశరీరమునకు ఇచ్చును. ప్రతి గ్లాసెడు హార్లిక్స్‌తో స్వస్థత మేరముగా గనును; క్రొత్త బలమును, శక్తియు రక్తనాళములలోనికి ప్రవహించును. హార్లిక్స్ రుచ్యమైన పరిపూర్ణమైన ఆహారము.

ఆరోగ్యకరమగు అజీర్ణవ్యాధులందు హార్లిక్స్ అమోఘముగా పనిచేసిన. మీ మామూలు స్టోర్సులో గాని, కెమిస్టువద్ద గాని కేవలం హార్లిక్స్‌ను గూర్చి అడుగుడు.

హార్లిక్స్ స్వస్థతను పెంపొందించును.

No. 4142

H. P. P.

ఏ డీలరైనా హెచ్చుధర వసూలుచేస్తే

ప్రత్యేకరకాల కంట్రోలుకాబడిన ఆహారధాన్యాలు యితరవస్తువులుకాక, యేడీలరు అయినా ఒకవస్తువును, కంట్రోలర్ జనరల్‌గారిచే యెక్కువలాభపు ప్రమాణము అనుమతింపబడినదానికంటె ఎక్కువ, దిగుమతి ఖరీదుకుగాని, ఉత్పత్తి ఖరీదుకుగాని హెచ్చుగా 20% కంటెను, చేరా కనచేగాని, గవర్నమెంటువారిచేగాని నిర్ణయింపబడిన గరిష్ఠప్రమాణము ధరలకంటెను, హెచ్చుగా అమ్మితే, అతడు దాచిపెట్టుటను, అధికలాభము పొందుటను నివారించు 1943 ఆర్డినెన్సు 6-వ శెక్షనుక్రింద నేరము చేసినవాడగుచున్నాడు.

ఎవరైన కొనుగోలుదారు తనకు కావలసిన వస్తువును కొనునప్పుడు, మరియొక వస్తువును కొనుమని అతనిని బలవంతపెట్టుటగూడ నేరమగును.

అనుమతింపబడిన ధరకంటె యే డీలరు అయినా హెచ్చుగా మీదగ్గరనుండి వసూలు చేసినట్లు మీకు అనుమానముగా నున్నయెడల గాని లేదా, మీకు అవసరము లేని వస్తువులను మిమ్మును కొనమని బలవంతపెట్టిన గాని, యితర పూర్లలో, కిమర్షియల్ టాక్సు ఆఫీసరుగారికిని, మద్రాసు సిటీలో సివిల్ సప్లైస్ కమీషనరుగారికిని తెలియజేయుడు.

జ్ఞాపకముంచుకొనుడు:- ప్రతికొనుగోలుదారు ఒకఇన్‌స్పెక్టరుగా పనిచేసిననే గాని ఆర్డినెన్సు జయప్రదముగా అమలుజరుగదన్న విషయమును జ్ఞాపకముంచుకొనుడు.



No. F. S. 4131

ఆంధ్రపత్రిక

తారణ ఉగాది సంచిక

ఎప్పటివలెనే తారణసంవత్సరమునకు సంవత్సరాది సంచికను సర్వాంగసుందరముగా ప్రకటింపబోవుచున్నాము. సారస్వతాది వివిధ విషయములను గురించి, ఆంధ్రుల సర్వతోముఖమైన ప్రతిభనుచాటుచు వ్రాసిన చక్కనివ్యాసములను, చిత్రములను, ఆంధ్రదేశమునందలి ప్రకృతిసౌభాగ్యమును, చారిత్రకవిశేషములను, క్షేత్రసంపదనుచూపగలిగిన అపూర్వములైన ఛాయాచిత్రములను పంపిమాకు తోడ్పడవలయునని

వ్యాసకర్తలకును,
చిత్రకారులకును
ఇది మా విన్నపము

సంపాదకుడు, ఆంధ్రపత్రిక.

రామచంద్రపురంలో 53 అరెస్టులు

పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరును కొట్టినను నేరము

కాకినాడ, జనవరి 30: —

జనవరి 2 వారంలో రామచంద్రపురమునందు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుపై బడి కొట్టిరని ఆరోపింపబడుచున్న నేరసందర్భమున యింతవరకు 53 గురు అరెస్టుచేయబడిరి. కోడిపందెములు నాపుటకు సబ్ ఇన్‌స్పెక్టరు అచ్చటికి వెళ్లియుండెనని పౌరులకు జ్ఞాపకముండును. అరెస్టయినవారందరు ఫిబ్రవరి 2 తేదీవరకు రిమాండునందుంచబడిరి.

బెజవాడలో అరెస్టులు విడుదలలు

బెజవాడ, జనవరి 29:

జనవరి 15-వ తేదీన జరిగిన కొట్లాటలో ప్రజలు వచ్చి కమ్యూనిస్టుపార్టి వారి ఆఫీసు మీద పడికొట్టిరని రంగయ్యశెట్టి, సత్యనారాయణ, బందరూడి అప్పలస్వామి, గొట్టిపాటి భద్రయ్య, గొట్టిపాటి కృష్ణమూర్తి, వడ్డాది మల్లికార్జునరావు, అల్లమూడి రామారావు గార్లమీద, చలసాని జగన్నాథరావు, పొట్లూరి సీతారామయ్య, చుండ్రు సాంబిరెడ్డిగారలు ప్రత్యేక ప్రత్యేకముగా మూడుచార్జీలు బెజవాడ సబుమేజస్ట్రీటు వారి కోర్టులో దాఖలుచేయగా అవి పోలీసు వారికి విచారణనిమిత్తంపంపబడెను. పోలీసు డిప్యూటిసూపర్నింటుగారు ప్రత్యేకముగా నేరం జరిగిన స్థలమునకువచ్చి చుట్టుపక్కల వారిని విచారించిరి.

అరస్టులు విడుదల

స్వాతంత్ర్యదినోత్సవసందర్భంన 26-1-44 తేదీ రాత్రి అరస్టుచేయబడిన బైపిల్ల అప్పలస్వామి, బైపిల్ల సన్నయ్య, బాయిన అప్పలస్వామి, తిమ్మన నరసింహం గార్లను వదిలివేసిరి. క్రొత్తపేటలో వేణుగోపాల బాల మిత్రసమాజంవారు గాంధిబోర్డుపెట్టి పూజ చేయగా సదరు బోర్డును పోలీసువారుతీసుకుపోయిరని తెలిసినది.

బెజవాడతాలూకా కంకిపాడులో మద్దాలి వెంకటేశ్వరరావుగారిభార్య సగంధాగారు జాతీయపతాకోత్సవము జరిపినందులకు వొణుకూరుగ్రామంలో వి. వెంకటసుబ్బయ్యగారు జాతీయపతాకోత్సవము జరిపినందులకున్నూ వీరినిద్దరిని కంకిపాడు పోలీసువారు అరెస్టుచేసిరని తెలియుచున్నది. కనదుర్గగట్టుమీదను పట్నంలో ఇతర చోట్లను కట్టిన జండాలు పోలీసువారు తీసుకొనిపోయిరి.

టి. యస్. స్వామినాథన్‌గారి కేసు

కాకినాడ, జనవరి 30:

జిల్లాకోర్టులో జామీనుపై విడుదల వుత్తరువుపొందిన శ్రీ టి. యస్. స్వామినాథన్‌గారిని రేపు కాకినాడ సబు జెయిలునుంచి విడిచెదరు. ఈ రోజు ఆదివారము అగుటచే విడిచిపెట్టలేదు.

డిటెన్యూలను విడుదల చేయవలెను

పౌరస్వాతంత్ర్య మహాసభ తీర్మానము

బొంబాయి, జనవరి 31:—

పరతు లేమియు లేకుండ డిటెన్యూలందరిని విడుదల చేయవలె నని బొంబాయి పౌరస్వాతంత్ర్య సభవారు నేడు తీర్మానించిరి.

శ్రీ యస్. ఏ. బ్రెల్వీగారు తీర్మానమును ప్రతిపాదించుచు రాజకీయ ఖయిదీల విడుదల జాతీయప్రభుత్వ స్థాపనమునకు తోడ్పడునియు, జాతీయప్రభుత్వ మేర్పడుటవల్ల పౌరస్వాతంత్ర్యములకు సంబంధించిన అనేక యిబ్బందులు తొలగునని యు చెప్పిరి.

యం. సి. సెటల్‌వాడగారి అధ్యక్షతను జరిగిన ఈసభ నేడు సమాప్తమయ్యెను.

నంద్యాల, జనవరి 30:

ఈ ఫిబ్రవరి 5, 6 శని ఆదివారములలో వైదిక ధర్మపరిషచ్చతుర్థ వార్షికోత్సవము జరుగును. శ్రీ జటావల్లభుల పురుషోత్తముగారును, శ్రీ గోపరాజు వైకుంఠరావుగారును అధ్యక్షులుగను, ఉపన్యాసకులుగను దయచేయుదురు. ఈ సందర్భముననే సంస్కృత పాఠశాలా ప్రారంభోత్సవముకూడ జరుగును అని పరిషత్కార్యదర్శి మద్దుల పల్లి వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రిగారు వ్రాయుచున్నారు.

పెరోలుపై విడుదల

తెనాలి, జనవరి 29:

తెనాలితాలూకా అమృతలూరు వాస్తవ్యులు, శ్రీ వెలువోలు సీతారామయ్యగారు తంజావూరు జైలునుండి రెండు వారములు పెరోలుపై విడుదలగాబడి 29 న తెనాలికి వచ్చి ఆ సాయంకాలం వారి స్వగ్రామం వెళ్లిరి.

రాయలసీమ కళాశాల వైశ్యవిద్యార్థి నిలయము

శ్రీ చుండూరి వెంకటరెడ్డిగారు శంకుస్థాపన నోత్సవము జరిపిరి

అనంతపురం, జనవరి 30:—

రాయలసీమకళాశాలలో చదువు వైశ్య విద్యార్థులకు ప్రత్యేకముగా 1939 నుండి ఒక వసతిగృహము ఉచితముగా నిర్వహింపబడుచుండినను దానికొక స్వగృహములేనికొంత తీర్చుటకు వైశ్యమహాసభవారు శ్రీ కొప్పరపు సుబ్బయ్యశ్రేష్ఠిగారి నాయకత్వమున పూనుకొని నేటిదినము భవన నిర్మాణమునకు శంకుస్థాపన గావించిరి. అనంతపురము గొంది ఆదిశేషయ్యగారి ఔదార్యమువల్ల అందుకు స్థలము సంపాదింపబడెను. బెజవాడ వాస్తవ్యులును వైశ్యశ్రేష్ఠులునగు శ్రీ చుండూరి వెంకటరెడ్డిగారు శంకుస్థాపన నోత్సవమును నేటిఉదయము జరిపిరి.

శ్రీయుతులు నెల్లూరు పైడా సుబ్బరామయ్యగారు, బళ్ళారి జి. తిమ్మప్ప, డి. యల్. శెట్టిగార్లు, ప్రొద్దుటూరు కొప్పరపు సుబ్బయ్యగారు, నంద్యాలనుండి రాజా పెద్దసుబ్బరాయడు, ఎలుకూరు ఎల్లయ్యగారు, హిందూపురం రావ్‌సాహెబు దొంతి భీమయ్య, బైపాని సూర్యనారాయణగారు మొదలగు వైశ్య ప్రముఖులును హాజరయిరి.

శ్రీ వెంకటరెడ్డిగారు హాస్టలు భవనమునకు శంకుస్థాపన గావించి విద్యాదానపుణ్యమును శ్లాఘించుచు తాము తలపెట్టిన ఈ భవననిర్మాణమునకు దీక్షతో పూనుకొని, కుటుంబమునకంటె సంఘోద్ధరణమే ఉత్తమకార్యమని భావించి భవననిర్మాణము త్వరలో ముగింపవలెనని ఆర్యవైశ్యులను కోరిరి.

జిల్లా ఆర్య వైశ్య సంఘమువారును, విద్యార్థినిలయ కార్యవర్గమువారును, శ్రీ వెంకటరెడ్డిగారికి సన్మానపత్రములు సమర్పించిరి. సన్మానపత్రమునకు శ్రీ వెంకటరెడ్డిగారిలా సమాధానమం చెప్పారు.

"విద్యార్థులకు ఉచిత వసతులు వసతులు లేక విద్యార్థిదశలో పడు కష్టములు నాకు అనుభవములు. చదువుకొనువారికి భోజన వసతి, స్థలవసతి, కల్పించుట సంఘము యొక్క ధర్మము. మనదేశమున ప్రజాసంపద, సస్యసంపద, విజ్ఞాన సంపదకు కొరతలేకున్నను, స్వాతంత్ర్యము లేక పరాధీనమున కృంగి పతితస్థితిలో నుండుటను ప్రతివారును మనసునకు తచ్చుకొని దీనికి కారణములనాలోచించవలెను. స్వధర్మములు మరచిపోవుటవల్లను, విద్యానివేశములు కొరతపడుటవల్లను మనము వాటిని పొందలేకుండుట కొక కారణమైయున్నది.

మనమంతా నిష్ప్రయోజకులమనుకొని అందరి ఆత్మ బలమే ఆనుకొని కదుపునిండక తపించే కోటానుకోట్ల ప్రజలపై దృష్టి సారించి ధనికులకు బీదలకు ఉన్న అంతరము తొలగింప ప్రయత్నించినపుడే స్వధర్మము నిర్వహించినవారమగుదుము. కాబట్టి విద్యార్జనకు వచ్చిన బీద బాలురకు అన్ని వసతులూ కల్పించి వారిని ఉద్ధరించవలెను. తద్వారా సంఘమును, దేశమును ఉద్ధరించిన వారము కాగలము.

రాయలసీమలో మరల హంపదేవత ప్రత్యక్షమగు చిహ్నాలు కనుపడుచుండుటచే ప్రజలు ఆందోళన చలిపి యీ సారి నీటివసతులు గల్పించు యత్నము చేయుటకు ప్రభుత్వమును కోరవలసినదిగా హెచ్చరించిరి.

శ్రీ డి. యల్. శెట్టి, శ్రీ మాదాశం నారాయణప్ప, శ్రీ కె. నారాయణస్వామి, శ్రీ ఎలుకూరు ఎల్లయ్య, శ్రీ సుదుదూరు తిమ్మప్ప, శ్రీ దొంతి భీమయ్యశెట్టి, శ్రీ శ్రీ రాజా పెద్దసుబ్బరాయడుగార్లు భవన నిర్మాణమునకు భూరివిరాళముల నొసగ వాగ్దానము చేసిరి.

భీమవరం ప్రాంతంలో ఖూనీ

భీమవరం, జనవరి 30:—

గత శుక్రవారం రాత్రి సుమారు 8:7 మైళ్లదూరములో ఉన్న యండగండి గ్రామములో మానుకొండయ్య యను ఆసామిని యెవరో ఖూనీచేసినట్టున్నూ ఆ సందర్భములో పోలీసువారు ముగ్గురిని అరెస్టుచేసినట్టున్నూ తెలియుచున్నది.

ఆరకాను యుద్ధం

ఫోర్టుహైట్ వద్ద పోరాటం

ఢిల్లీ, జనవరి 30:—

తిడ్డింప్రాంతంలో ఫోర్టుహైట్‌కు వైరృతిగా 8 మైళ్లు దూరంలో జనవరి 29 తేదీని జపానుసేన యొకటి దండెత్తిరాగా వెనుకకు తరిమివేయబడెను.

రాజాబికకు యీశాన్యంగా ఒక మైలు దూరంలో కొన్ని కొండప్రదేశాలను మన సేనలు ఆక్రమించెను. ఫోర్టుహైట్‌కు వైరృతిగా చిన్‌కొండలలో నున్న జపానువారి మకాములపై మిత్రవిమానాలు తీవ్రంగా బాంబులువేసెను. హూకాంగ లోయలో షినోఝన్, కాయూన్విల్ ప్రాంతాలలో (అనగా బూతిడాంగుకు వాయవ్యంగా) ఉన్న చైనాసేన కొంచెంగా ముందుకు పోగల్గినది.

వంటచెరకు కాటకము

బందరుపౌరుల మహాసభ

బందరు, జనవరి 29:

బందరులో నేటివరకు వంటచెరకు దొరకక నెలరోజులనుండియున్న పరిస్థితులు ఏ మాత్రము మారనందునను, సరుకుతోటలవారు శ్రీ కలెక్టరుగారి ఉత్తర్వులకు విముఖత్వము వహించుచునేల వంటచెరుకు పట్టణములోని డిపోలకు సప్లయి ఏమీలేనందున యిందునిమయమై చర్చించి శ్రీ కలెక్టరుగారికి విన్నపములు పంపుటకును నిన్నసాయంకాలము పౌరుల బహిరంగమహాసభ తిలకపౌకులో శ్రీ కాశీనాథుని పూర్ణచంద్రకొగ్గుడు గారి అధ్యక్షతను జరిగెను. ఈ క్రింతీర్మానాలు ఆమోదింపబడినవి.

ప్రజాసౌకర్యములకు బాధ్యత వహించి తను ప్రయత్నములు జరుపవలసిన పురపాలక సంఘమువారు పట్టణములో వంటచెరకు దొరకక దీనపాదలందరు నిత్యకృత్య జీవనములు జరుపుకొనలేక అవస్థపడుచున్నారు గాన యిప్పుడైనను ఆ విషయములో అవసరమైన చర్య తీసుకొనవలెనని పురపాలక సంఘమువారిని హెచ్చరించుచున్నారు.

సరుకు కర్ర పచ్చిది టన్ను 80 మళుకేక 2240 పౌనులుగలది రూ 15/- లకు తోటలవారు పట్టణములో డిపోలవారికి డిపోలవద్ద సప్లయిచేయుటకు కలెక్టరుగారు నిర్ణయించినధర సమంజసమనియు, తోటవారికి నష్టదాయకము గాదనియు శ్రీ కలెక్టరుగారికి విన్నవించుచూ, పచ్చి సరుకు కర్ర టన్ను రూ 15/- లకు మాత్రమే డిపోలవారికి తప్ప ఇతరులకు విక్రయించరాదనియు, ప్రజలు డిపోలవద్దనే కొనాలనియు ఉత్తర్వులను వెంటనే జారీచేయించి పచ్చి కర్ర డిపోలవద్ద 2½ పౌనుల మణుసు 0-3-3 కి అమ్మవలెననియు ఆర్డరుచేయమని శ్రీ కలెక్టరుగారిని ఈ సభవారు కోరుచున్నారు. (4) జిల్లాలో వంటచెరుకు చాలనందున యితర జిల్లాలనుండి కర్రను దిగుమతి చేయించాలనియు, ఈ జిల్లానుండి వంటచెరుకు రవానా నిషేధించాలనియు, ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారము చర్య తీసుకోవాలని శ్రీ కలెక్టరుగారిని సభవారు కోరుచున్నారు."

పత్రికారచయితల కష్టనిష్ఠురాలు

అసెంబ్లీలో చర్చకు నోటీసు

న్యూఢిల్లీ, జనవరి 29:—

పత్రికా రచయితల కష్టనిష్ఠురాలను విచారించి వారి పరిస్థితులను బాగుచెయ్యటానికి యజమానులతో వుత్తరప్రత్యుత్తరాలు సాగించి చేటుబిలువులో, అమెరికా దేశాలలోని పత్రికా రచయితల స్థితికి అనుగుణంగా తగిన సిఫార్సులు గావించటానికి డా॥ దేశముఖు, సర్ జహూవుద్దీన్, నియోగి, గ్రిఫిత్సు, జోషి, శాంతిసింగ్‌గారలు గల ఒక ఉపసంఘాన్ని నియమించవలసిందిగ గవర్నరు జనరల్-ఇన్-కౌన్సిల్‌కు సిఫార్సు చేయుమన్నారు.

అనే తీర్మానం వచ్చేఅసెంబ్లీసమావేశంలో చర్చించటానికి సర్దార్ శాంతిసింగ్‌గారు నోటీసుఇచ్చారు. ప్రభుత్వమువారట్టివిచారణకు సుముఖులని తెలియుచున్నది.

హిట్లరు సమీక్ష

1-వ పేజి తరువాయి

సహకారం పత్రికా ప్రజలున్నారు. ఎన్ని కష్టములైనా రానీగాక జర్మనీప్రజలు నిరాశ చెందరు. జర్మనీ ఓడితే, వారిగతి ఏమగునో, రంగంలోని వారి బిడ్డలగతి ఏమగునో వారికి తెలియకపోలేదు. యుద్ధరంగంలోని సైనికులు స్థిరచిత్తులై చివరకు నిలబడేవారే. ఎందుకంటే తమదేశంధ్వంసమైతే తమపై ఆధారపడిపున్నదని వారికి బాగుగా తెలియును.

కొన్నిశతాబ్దాలు జర్మనీవర్ధిల్లగలదట!

"శత్రువులు బాంబులు పడవేసి జర్మను ప్రజలను భీతావహులనుజేయ ప్రయత్నించిరి. గాని, అందువల్ల ప్రజల సంఘీభావము మరింత బలపడి, కొన్నిశతాబ్దాలవరకు నోకాలేకుండా జర్మనీప్రభుత్వమనే కోట పదిలంగా వుండగలదు.

తుపాను చల్లారుతుంది!

"రాబోవుసంవత్సరంలో జర్మనీ గొప్ప త్యాగములు చేయవలసివుంటుందని చాలా కష్టములకు దేశం లోనుగావలసివుంటుంది. ఇప్పుడు రేగుతూవుండే యుద్ధమునే తుపాను ఏదో ఒకనాటికి చల్లారుతుంది. అప్పుడు జర్మనుప్రజలకు అత్యద్భుతమైన విజయం చేకూరుతుంది.

చాలమంది దేశీయులు ఉత్తములు యుద్ధంలో మరణించిరి; జర్మనీని యెదుర్కొన్న అమితమైన గడ్డురోజులలో ధైర్యానికి నేవజేసినవారిపై కారుమేఘములనుండి వచ్చి సూర్యరశ్మి ప్రకాశమానం కాగలరోజులు రానున్నవి.

ఆంధ్రవిశ్వవిద్యాలయ రసాయనశాఖ మార్పు

ఉపసంఘ సమావేశంలో చర్చ

మద్రాసు, జనవరి 30:

మద్రాసునుండి ఆంధ్ర యూనివర్సిటీ వారియొక్క రసాయనశాస్త్ర తరగతులను గుంటూరుకు మార్చికి విషయమై ఆలోచించుటకు నేర్పడిన ఉపసంఘము నిన్న కాస్మా పాలిటను క్లబ్బులో సమావేశమైంది.

యూనివర్సిటీ కాలేజి ప్రిన్సిపాలు గారైన సూరి భగవంతంగారు, రావు బహదూరు తెల్లాకుల జాలయ్యశ్రేష్ఠిగారు, సర్వేశ్వరశాస్త్రి, దివుక్తి రామస్వామిగార్లు తాత్కాలికపు వైశ్చాన్సలరు గారైనకర్ర రాజు సుబ్బారావు పంతులుగారి అధ్యక్షత సమావేశమైరి. ప్రస్తుతము మద్రాసు యూనివర్సిటీవారేర్పాటుచేసిన పనులుతృప్తికరంగానేకున్నవనియూగుంటూరు తరగతులకు కెమిస్ట్రీ ప్రొఫెసులు పెట్టుటకు తాత్కాలికపు యేర్పాటుకి సుమారు రు 60 వేలు కావలసియుండు ననియూ అంచనా వేసిరి. విద్యార్థులుకూడా మద్రాసు యూనివర్సిటీవారు యేర్పరచిన పనులు తృప్తికరంగానే వున్నవనియూ, మద్రాసునుండి మారినట్లయితే వాళ్లేరు జిల్లా పక్షంలోనే కెమిస్ట్రీకోసులు మారిస్తే బాగుంటుందని తలస్తున్నట్లు తెలియుచున్నది.

యూనివర్సిటీ ఆర్థికోపసంఘంవారు ఈ నివేదికనున్నుకుని ఆలోచించదగిన తెలియుచున్నది.

ఆహారధాన్యాల ధరల సలహాసంఘం

న్యూఢిల్లీ, జనవరి 30:—

ఆహారవిభాగ సలహా కమిటీవారు తమ నివేదికలో చేసిన సూచన అనుసరించి ఆహారధాన్యాల ధరలవిషయమై కేంద్రప్రభుత్వానికి సలహా లొసగుటకు ఒక చిన్న స్థాయి సంఘమును సర్ తియోడారు గ్రిగరీగారి అధ్యక్షతను స్థాపింపబడుచున్నదని తెలుస్తున్నది. ఈ సంఘంలో ఇంకా మాప్రభుత్వ వివిధశాఖల ప్రతినిధులు ఉత్పత్తిదార్ల ప్రతినిధులు వాణిజ్య సంస్థల ప్రతినిధులు వుందురు.

మార్కెటులో ఉప్పులేదు

సీగండ్, జనవరి 29:—

ఉల్లిపాయ సంస్థానముల మార్కెటులో ఉప్పు దొరకలేదనిన్నీ ప్రజలు అక్కడనుండి సాలట్ అను గ్రామానికి ఉప్పుకొనేందుకుగాను వెళ్లుచున్నట్లు సమాచారం తెలుస్తున్నది.

స్థానిక వార్తలు

ఉద్యోగుల మార్పు

మదరాసు, జనవరి 31:—

మహమ్మదు గౌజుగారు, డిస్ట్రిక్టుకలక్టరు 2 నెలలు సెలవుపొందబడిరి.

ఎం. శేషాద్రిగారు ఐ. సి. ఎస్. ఫిబ్రవరి 6 నుండి కర్నూలు జిల్లా కలక్టరుగ రా॥ బి॥ ఆర్. సి. రత్నోగారి స్థానే నియమింపబడిరి. రత్నోగారు పశ్చిమగోదావరి కలక్టరుగ మార్చబడిరి.

ఇ. ఆర్. పుడుగారు ఐ. సి. ఎస్. ఉద్యోగమందుండి 1944 జులయి 14 నుండి రాజీనామా నిచ్చుటకు ఇండియా మంత్రి అంగీకరించెను.

ఎం. ఎస్. సి. డిగ్రీ

శ్రీ వై. పరమశివరావు బి ఎస్. ఆనర్సు, రామనుస్పెక్ట్రిను గూర్చి వ్రాసిన వ్యాసమునకై ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు ఎం. ఎస్. సి. డిగ్రీ కొసంగిరి.

టెలిఫోన్లు

మదరాసులో వరదల సమయమున సివిలుప్రజలు టెలిఫోను యెక్కువగ వాడి, టెలిఫోను ఎక్సచేంజిలో ఎక్కువపని కల్పించినందున పోలీసు, ఎ. ఆర్. పి. వారలకు యిబ్బంది కలిగెనదనియు, అటువంటి ప్రమాద సమయములలో టెలిఫోనులు వాడుట తగ్గించి, ప్రజలు అధికారులకు తోడ్పడ కుండినచో ప్రైవేటు టెలిఫోనులు తెంపివేయబడునని ప్రభుత్వంవారు ప్రకటించుచున్నారు.

గూడూరులో గవర్నరు

వెంకటగిరి, జనవరి 31:—

మద్రాసు గవర్నరు సర్. ఆర్థర్ హోప్ గారు గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో ఇవాళ గూడూరు వచ్చారు. ప్లాట్‌ఫారం మీద శ్రీయుతులు పట్టాభిరామిరెడ్డి, నారాయణరెడ్డి, మాలకొండారెడ్డి, రామచంద్రి, రంగారెడ్డి మున్నగువారలు స్వాగతమిచ్చారు. అక్కడనుంచి ప్రత్యేకంగా నిర్మించిన పందిరిలోకి గవర్నరుగారు వెళ్లారు. జిల్లా ఆర్గనైజరు విలేకి పెన్నూరిటి స్కీము రిపోర్టు చదివారు. జిల్లాబోర్డు అధ్యక్షులు వి. గోవిందరెడ్డిగారు స్వాగతమిచ్చారు.

తరువాత గవర్నరుగారు వెంకటగిరి వెళ్ళారు. శ్రీ వెంకటగిరి రాజాగారు అతిథిగా వుంటారు.

అనుభవహోమియోపతివైద్యచింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు లేటలేలుగులో వ్రాయబడినవి. ఈ గ్రంథము దగ్గరయున్న ప్రతివారును వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు ఔషధములు. స్వల్పధరలు. రు 0-1-3 మందుతో 100 మంది రోగులకు ఔషధమియ్యవచ్చును. ఇయ్యది హోమియోపతివైద్యశాస్త్రశాలవారి పాఠ్యగ్రంథము. దీని వెల రు. 4/- కొలదిప్రతులుమాత్రమే మిగలవు.

N. B. కానితరుగర పెరుగుటచే యుద్ధానంతరమువరకు తిరిగి ముద్రించబడవు.

హోమియోపతి మెడికల్ హాల్, కింతాడగోటపాడుపోస్టు, విశాఖపట్నంజిల్లా.

Tel: COOPFIRE. Phone No. 4361. P.B. No 1249

కో-ఆపరేటివ్ ఫైర్ & జనరల్ ఇన్సూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

హెడ్డాఫీసు:
379, చైనాబజారురోడ్డు, ప్రావిన్షియల్ కో-ఆపరేటివు బ్యాంకు బిల్డింగు, మదరాసు.

ప్రెసిడెంటు:
దివాన్‌బహదూర్ ఎం. బాలసుందరంనాయుడు, C. I. E.

వైస్ ప్రెసిడెంటు:
రావుబహదూర్ ఎ. ఆర్. స్వామియప్పమొదలియార్, M. L. C.

1. మీ గృహములకు, చరాస్థులకును, అగ్నిప్రమాదములవల్ల సంభవించు నష్టములకు మా సంఘములో అగ్ని భీమా చేసుకొనిన యెడల మేము మీకు సహాయము చేసెదము.
2. మా సంఘము హిందూదేశములో అగ్ని భీమా వ్యాపారము చేయుటకు ప్రప్రథమములో స్థాపింపబడిన అగ్ని భీమా సహకార సంస్థ.
3. అశాంతి అల్లరులు యెక్కువగాయున్న ఈ రోజులలో మీకు మీ ఆస్థులకు బందిపోటులవలన నష్టములు సంభవించగలవు. ఇట్టి పరిస్థితిలో మా సంఘములో మీరు భీమా చేయిస్తే బందిపోటులవలన మీకు కలిగే నష్టములుకూడ తీరుస్తాము.
4. సహకారసంఘాల రిజిస్ట్రారుయొక్క తనిఖీలోబడి మా సంఘము దినదినాభివృద్ధి గాంచుచున్నది.

అన్ని చోట్లను యేజంట్లు కావలెను.

వివరములకు ఈ దిగువవారికి వ్రాయుడు:

సందూరు రామకృష్ణారావు, కాకి రామారావు అండ్ కంపెనీ, ప్రిన్సిపలు యేజంట్లు, పవరుపేట, ఏలూరు.

జి. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపలు ఏజంటు, పార్కురోడ్డు, బెజవాడ.

బాలాంతరపు సూర్యనారాయణరావు, ప్రిన్సిపలు ఏజంటు, కాకినాడ.

ఎ. శ్రీరాములునాయుడు, ప్రిన్సిపలు యేజంటు, బందరు.

పి. పన్నుగం, B. A., సెక్రటరీ, మదరాసు.

కో-ఆపరేటివు ఉద్యమమున పనిచేయుచున్న ప్రముఖులిందు డైరెక్టర్లుగానున్నారు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra-Patrika Press, No. 7 Thambu Chetty Street, G.T. Madras.